# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 80, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శనివారం -07 - జూన్ - 2025




### మోదీజీ.. నాకు ప్రమోషన్ ఎప్పుడు?
## ప్రధానిని అడిగిన సీఎం

- “2014లో మీరు ఇక్కడికి వచ్చినప్పుడు నేను రాష్ట్రానికి సీఎంగా ఉన్నాను
- నేను ఇప్పుడు ఒక కేంద్రపాలిత ప్రాంత సీఎంగా డిమోట్ అయ్యాను
- అప్పుడు రైల్వేశాఖ సహాయమంత్రిగా ఉన్న వ్యక్తికి..

2లో

### హైదరాబాద్ నాలాలపై కొరడా
### హైడ్రా కమిషనర్ రంగనాథ్ 'స్పెషల్ ఆపరేషన్'

హైదరాబాద్ నగరంలోని
నాలాలపై ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం
వచ్చే నాలుగు నెలల పాటు
ఈ అంశంపైనే ప్రధాన దృష్టి
వరద నీరు నిలిచే ప్రాంతాలపై
ప్రత్యేకంగా అధ్యయనం






### కాళేశ్వరం సమాచారమంతా
## వాళ్లిద్దరి వద్దే

కాళేశ్వరం కమిషన్ ఎదుట
భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విచారణ
“కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో నా పాత్రేమీ లేదు
ప్రాజెక్టు రీ డిజైనింగ్ కోసం క్యాబినెట్ సబ్ కమిటీని
కేసీఆర్ ఏర్పాటు చేశారు

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ ఎదుట భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విచారణ ముగిసింది. భారాస హయాంలో ఆర్థిక మంత్రిగా ఈటల పనిచేసిన నేపథ్యంలో ఆయన్ను కమిషన్ విచారించింది. అనంతరం ఈటల మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మిగతా..2లో

### భారత్‌లో అల్లర్లు రెచ్చగొట్టడమే
# పహల్గామ్ దాడి లక్ష్యం

- జమ్మూకాశ్మీర్‌లో శాంతి, పురోగతిని అడ్డుకునేందుకు పాకిస్థాన్ నిరంతరం ప్రయత్నిస్తోంది
- కాశ్మీర్‌లోని పర్యాటక రంగాన్ని, స్థానికుల జీవనోపాధిని నాశనం చేసే లక్ష్యంతో జరిగాయి
- పహల్గామ్‌లో దాడి కేవలం పౌరులపై జరిగింది మాత్రమే కాదు
- ఈ రైలు మార్గం రూ. 46,000 కోట్ల విలువైన ఇతర ప్రాజెక్టులతోపాటు, ఈ ప్రాంతంలో అభివృద్ధికి ఊతమిచ్చింది




జమ్మూకాశ్మీర్: ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు మార్గాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ రైలు మార్గం రూ. 46,000 కోట్ల విలువైన ఇతర ప్రాజెక్టులతోపాటు, ఈ ప్రాంతంలో అభివృద్ధికి ఊతమిచ్చిందని ప్రధాని అన్నారు. ఈ ప్రాజెక్టు అనేక సవాళ్లను అధిగమించిందని, ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ సంకల్పం, నిబద్ధత వల్ల సాకారమైందని ఆయన ఉద్ఘాటించారు. ఈ రైలు మార్గం కాశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో మరింత సమీపంగా చేస్తుందని, ఇదే సమయంలో పర్యాటకం, వాణిజ్యం, ఆర్థికవృద్ధికి ఊతమిస్తుందని మోదీ పేర్కొన్నారు.

పాకిస్థాన్ నిరంతరం..

ప్రధాని మోదీ తన ప్రసంగంలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తీవ్రంగా విమర్శించారు. జమ్మూకాశ్మీర్‌లో శాంతి, పురోగతిని అడ్డుకునేందుకు పాకిస్థాన్ నిరంతరం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడి వంటి చర్యలు కాశ్మీర్‌లోని పర్యాటక రంగాన్ని, స్థానికుల జీవనోపాధిని నాశనం చేసే లక్ష్యంతో జరిగాయని అన్నారు. అయినప్పటికీ, కాశ్మీర్ ప్రజల స్థితిస్థాపకత, మిగతా..2లో



### జమ్మూకశ్మీర్‌లో కొత్త పురోగతి యుగం ప్రారంభమైంది: చంద్రబాబు

- సవాళ్లతో కూడిన భూభాగంలో రెండు కీలక ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి దేశానికి అంకితం చేసిన మోదీని అభినందనలు
- చినాబ్ బ్రిడ్జ్.. ప్రపంచంలోనే ఎత్తయిన రైలు ఆర్చ్ వంతెన కాగా.. దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెనను నిర్మించినట్లు వెల్లడి



### తొక్కిసలాట ఘటన.. ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ అరెస్ట్

- నిఖిల్‌తో పాటు విజయోత్సవ ఈవెంట్ నిర్వాహక సంస్థ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ముగ్గురు సిబ్బందిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు
- చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా.. 50 మందికి పైగా గాయలు

### పేదల పాలిట వరమైన
# ఆర్డీటీ సేవలు ఆగవు..

- తెలుగు రాష్ట్రాల్లో 3,500 గ్రామాల్లో ఆర్డీటీ సేవలు
- తెలుగు రాష్ట్రాల్లో పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నాం
- అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాలతోపాటు తెలంగాణలోని మహబూబ్‌నగర్ వంటి ప్రాంతాల్లో ఈ సంస్థ కార్యక్రమాలు




అమరావతి: పేదల పాలిట వరమైన ఆర్డీటీ సేవలు ఆగవని, కేంద్రంతో నిరంతర సంప్రదింపులు జరుపుతున్నామని ఏపీ విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ( పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన అమరావతి లో మీడియాతో మాట్లాడుతూ.. రాయలసీమ తో పాటు తెలంగాణ లోని పలు ప్రాంతాల్లో గ్రామీణులకు మిగతా..2లో

### సీఎం రేవంత్‌తో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి కీలక భేటీ..
## గంటపాటు చర్చలు!

- హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో జరిగిన ఈ సమావేశం
- ప్రస్తుత రాజకీయాలు, కెబినెట్ విస్తరణపై ప్రధానంగా చర్చ?
- పీసీసీ కమిటీల ఏర్పాటు అంశం కూడా ప్రస్తావన



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ శుక్రవారం సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో ఈ భేటీ జరిగింది. ఇరువురు నేతల మధ్య దాదాపు గంటకు పైగా చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో ప్రధానంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, మంత్రివర్గ విస్తరణ అవకాశాలు, అలాగే ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ)కి సంబంధించిన మిగతా..2లో



### ఏపీ సర్కార్ కసరత్తు..
### ఇక, రేషన్ బదులు నగదు..!

- ఈ నెల 1వ తేదీ నుంచి షాపుల ద్వారా రేషన్‌ను పంపిణీ చేస్తోంది కూటమి సర్కార్
- ఎవరైనా రేషన్ వద్దనుకుంటే.. వారికి డబ్బులు ఇవ్వాలనే ఆలోచన చేస్తోందట
- ఈ దిశగా రేషన్ బియ్యం తీసుకునే విధానంలో మార్పులు చేయడంపై దృష్టి సారించింది ప్రభుత్వం
- బియ్యం వద్దనుకునే వారికి ఆ డబ్బులు కాకుండా.. అందుకు సరిపడా నిత్యావసర వస్తువులు ఇవ్వాలనే ప్రతిపాదనలు కూడా వచ్చినట్టుగా తెలుస్తోంది
- ఈ నెల 1న కోనసీమ జిల్లా పర్యటనలో బియ్యం వద్దనుకునే వారికి డబ్బులు ఇస్తామని ప్రకటించిన విషయం విదితమే

# ఏడాదిలో రూ.1.59 లక్షల కోట్ల పెట్టుబడులు

- కర్నూలును స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు రూ.12.30 కోట్లతో అభివృద్ధి
- కర్నూలులో రూ.120 కోట్లతో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం
- 1.26 లక్షల మందికి ఉపాధి అవకాశాలు
- విద్యుత్ హబ్‌గా రూపాంతరం
- రక్షణ పరిశ్రమలతో ప్రపంచవ్యాప్త గుర్తింపు



అమరావతి: ఐదేళ్ల వైకాపా పాలన.. రాయలసీమను ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయలేకపోయింది. కొప్పర్తి నోడ్, కావాల్సినవారికి సౌర, పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టుల కేటాయింపు మినహా.. సీమ గతిని మార్చేలా నిర్దిష్టమైన ప్రయత్నాలు చేయలేదు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో రాయలసీమ పారిశ్రామిక ప్రగతి దిశగా అడుగులు వేస్తోంది. ఏడాదిలోనే రూ.1.59 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రేపోమాపో కడప ఉక్కు పనులు మొదలు కాబోతున్నాయి. రక్షణరంగ పరిశ్రమలూ రానున్నాయి. కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్‌ల అభివృద్ధికి కేంద్రం నిధులిచ్చింది. జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో పారిశ్రామికవేత్తలను బెదిరించి రాష్ట్రం నుంచి తరిమేసింది. కూటమి ప్రభుత్వం మళ్లీ పారిశ్రామికాభివృద్ధి దిశగా ప్రయత్నాలు చేస్తోంది. భారీ పెట్టుబడులతో పరిశ్రమలు, పునరుత్పాదక ప్రాజెక్టులు, పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చింది. ఏడాదిలోనే రూ.1,59,080 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. వాటి ఆధారంగా సుమారు 1,26,519 మంది మిగతా..2లో

### కశ్మీర్‌లో కొత్త చరిత్ర, నెరవేరిన వందేళ్ల కల

మోదీ ఖాతాలో మరో మైలురాయి..!!



- ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన చినాబ్ రైల్వే వంతెన ను ప్రధాని మోదీ ప్రారంభించారు
- బ్రిడ్జిని జాతికి అంకితం చేసిన మోదీ
- చీనాబ్ రైల్వే వంతెన 359 మీటర్ల ఎత్తు, 1,315 మీటర్ల పొడవు

ఢిల్లీ: జమ్ము కాశ్మీర్ లో వందేళ్ల కల నెరవేరింది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన చినాబ్ రైల్వే వంతెన ను ప్రధాని మోదీ ప్రారంభించారు. బ్రిడ్జిని జాతికి అంకితం చేశారు. పహల్గాం ఉగ్రదాడి మిగతా..2లో

### భారత్‌లో అల్లర్లు రెచ్చగొట్టడమే
# పహల్గామ్ దాడి లక్ష్యం

మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ సంకల్పం, నిబద్ధత వల్ల సాకారమైందని ఆయన ఉద్ఘాటించారు. ఈ రైలు మార్గం కాశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో మరింత సమీపంగా చేస్తుందని, ఇదే సమయంలో పర్యాటకం, వాణిజ్యం, ఆర్థికవృద్ధికి ఊతమిస్తుందని మోదీ పేర్కొన్నారు.

పాకిస్థాన్ నిరంతరం..

ప్రధాని మోదీ తన ప్రసంగంలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తీవ్రంగా విమర్శించారు. జమ్మూకాశ్మీర్‌లో శాంతి, పురోగతిని అడ్డుకునేందుకు పాకిస్థాన్ నిరంతరం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడి వంటి చర్యలు కాశ్మీర్‌లోని పర్యాటక రంగాన్ని, స్థానికుల జీవనోపాధిని నాశనం చేసే లక్ష్యంతో జరిగాయని అన్నారు. అయినప్పటికీ, కాశ్మీర్ ప్రజల స్థితిస్థాపకత, దేశ ప్రజల ఐక్యత ఈ దాడులను తిప్పికొట్టాయని వెల్లడించారు. పహల్గామ్‌లో దాడి కేవలం పౌరులపై జరిగింది మాత్రమే కాదన్నారు. ఈ దాడి భారతదేశంలో అల్లర్లు రెచ్చగొట్టి, శాంతిని అస్థిరపరచాలనే లక్ష్యంతో జరిగిన వ్యూహాత్మక చర్య అని మోదీ వ్యాఖ్యానించారు.

వందే భారత్ కూడా..

చీనాబ్ వంతెనను పరిశీలించిన ప్రధాని మోదీ దాన్ని నిర్మించిన కార్మికులతో మాట్లాడారు. ఆ తర్వాత, అదే ట్రాక్‌పై నిర్మించిన అంజి వంతెననూ ఆయన ప్రారంభించారు. దేశంలో కేబుల్ స్టేడ్ టెక్నాలజీపై నిర్మించిన మొట్టమొదటి రైల్వే వంతెన ఇది. ఈ చారిత్రాత్మక వంతెన కాశ్మీర్ లోయను మొత్తం భారతదేశంతో అనుసంధానించడమే కాకుండా, ఈ ప్రాంతంలో వాణిజ్యం, పర్యాటకం, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది. దీంతోపాటు కాట్రా, శ్రీనగర్‌లను కలిపే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కూడా ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైలు ద్వారా జమ్మూ నుంచి శ్రీనగర్‌కు ప్రయాణం 3 గంటలు తగ్గనుంది.

రైతులకు కూడా..

చీనాబ్, అంజీ వంతెనలను భారతదేశ ఇంజనీరింగ్ శక్తి, ఆకాంక్షల సంకేతంగా ప్రధాని మోదీ అభివర్ణించారు. ఈ వంతెనలు ఈఫిల్ టవర్ కంటే ఎత్తైనవని, పీర్ పంజాల్ కొండల సవాళ్లను అధిగమించి నిర్మించారని పేర్కొన్నారు. ఈ వంతెనలు కేవలం ఇంజనీరింగ్ అద్భుతాలు మాత్రమే కాదని, కాశ్మీర్ ఆర్థిక వృద్ధికి కొత్త శకాన్ని తీసుకొస్తాయని మోదీ వెల్లడించారు. ఈ వంతెనల ద్వారా కాశ్మీర్ ఆపిల్స్ జాతీయ మార్కెట్‌కు తక్కువ ఖర్చుతో, సమయానికి చేరుకుంటాయన్నారు. దీనివల్ల స్థానిక రైతులకూ లాభం చేకూరుతుందని ప్రధాని మోదీ చెప్పారు.

## జమ్మూకశ్మీర్‌లో కొత్త పురోగతి యుగం ప్రారంభమైంది: చంద్రబాబు

అమరావతి: ప్రధాని మోదీ నాయకత్వంలో జమ్మూకశ్మీర్ లో కొత్త పురోగతి యుగం ప్రారంభమైందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సవాళ్లతో కూడిన భూభాగంలో రెండు కీలక ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి దేశానికి అంకితం చేసిన మోదీని అభినందిస్తున్నట్లు చెప్పారు. చినాబ్ బ్రిడ్జ్.. ప్రపంచంలోనే ఎత్తయిన రైలు ఆర్చ్ వంతెన కాగా.. దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెనను నిర్మించినట్లు వెల్లడించారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ఆధ్యాత్మిక పర్యాటకాన్ని మెరుగుపరుస్తుందని, జీవనోపాధి అవకాశాలను సృష్టిస్తుందని అభిప్రాయపడ్డారు. వందేభారత్ రైళ్ల ద్వారా అన్ని వాతావరణ పరిస్థితుల్లో మాతా వైష్ణోదేవి కొలువైన కట్‌ఢా నుంచి శ్రీనగర్ వరకు రైలు కనెక్టివిటీ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## పేదల పాలిట వరమైన ఆర్డీటీ సేవలు ఆగవు..




గ్రామీణులకు సేవలందిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్టు సేవలు నిరంతరాయంగా కొనసాగేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంతోనూ, సంబంధిత ఉన్నతాధికారులతోనూ, సంస్థలతోనూ సంప్రదింపులు జరుపుతున్నామన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో 3,500 గ్రామాల్లో ఆర్డీటీ సేవలు.

విద్య, వైద్య, విజ్ఞాన, ఉపాధి వికాస రంగాల ద్వారా తెలుగు రాష్ట్రాల్లో పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని మంత్రి లోటకేష్ తెలిపారు. అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాలతోపాటు తెలంగాణలోని మహబూబ్‌నగర్ వంటి ప్రాంతాల్లో ఈ సంస్థ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో 3,500 గ్రామాల్లో ఆర్డీటీ సేవలు అమలవుతున్నాయని తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లాలోని బత్తులపల్లి, అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం, కణేకల్లు ప్రాంతాల్లో 600కుపైగా పడకలతో మూడు ఆసుపత్రులను ఆర్డీటీ నిర్వహిస్తోందన్నారు. ఏటా 8.5 లక్షల మంది అవుట్‌పేషెంట్లు, 60 వేలకుపైగా ఇన్‌పేషెంట్లకు సేవలు అందున్నాయన్నారు. కరోనా సమయంలో బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రిని కొవిడ్ సెంటర్‌గా మార్చగా.. పది వేల మందికి చికిత్స అందిందని గుర్తు చేశారు. అలాగే మూగ, చెవిటి, మానసిక వికలాంగులైన విద్యార్థులకు అనంతపురంలో మూడు ప్రాథమిక, రెండు ఉన్నత పాఠశాలలను ఆర్డీటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు.

### కశ్మీర్‌లో కొత్త చరిత్ర, నెరవేరిన వందేళ్ల కల
# మోదీ ఖాతాలో మరో మైలురాయి.!!

బ్రిడ్జిని జాతికి అంకితం చేశారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత ప్రధాని మోదీ జమ్మూకశ్మీర్ లో తొలి సారి పర్యటనకు వచ్చారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వేలింక్ ప్రాజెక్టులో భాగంగా చినాబ్ వంతెన నిర్మాణం చేశారు. దీనిని ఈఫిల్ టవర్ కంటే 35 మీటర్ల ఎత్తులో నిర్మించారు. వాస్తవానికి ఈ చీనాబ్ రైల్వే వంతెన 359 మీటర్ల ఎత్తు, 1,315 మీటర్ల పొడవుతో కలిగి ఉంది. దీని వల్ల జమ్మూ-శ్రీనగర్ మధ్య కనెక్టివిటీ పెరుగుతుంది. జమ్మూకశ్మీర్‌లో చినాబ్ రైల్వే బ్రిడ్జిని ప్రధాని మోదీ అట్ట హాసంగా ప్రారంభించారు. ఇది ఢిల్లీలోని కుతుబ్ మినార్ కంటే 5 రెట్ల ఎత్తు ఉంటుంది. ఇక ప్యారిస్‌లోని ప్రపంచ వింత అయిన ఈఫిల్ టవర్‌ను కూడా తలదన్నేలా ఈ చినాబ్ రైల్వే వంతెన ఉంటుంది. చినాబ్ నదిపై నిర్మితమైన ఈ వంతెనను భారతీయ రైల్వే చరిత్రలో ఇంజినీరింగ్ అద్భుతంగా భావిస్తున్నారు. పర్వతాలను చీల్చుకుంటూ, లోయలను దాటుకుంటూ ఎన్నో వంతెనలు, సొరంగాల ద్వారా ప్రయాణికులను గమ్యానికి చేరుస్తుంది ఈ రైల్వే లైన్. ఇది ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే ఆర్క్ బ్రిడ్జ్. గంటకు 266 కి.మీ వేగంతో గాలులు వీచినా వంతెన చెక్కుచెదరదు. ఈ రైల్వే బ్రిడ్జి అందుబాటులోకి రావడంతో కట్రా - శ్రీనగర్ మధ్య 3 గంటల ప్రయాణ సమయం తగ్గనుంది. ప్రధాని మోదీ శుక్రవారం జమ్మూకశ్మీర్?లోని కట్రాలో రూ.46,000 కోట్ల విలువైన ప్రాజెక్ట్?లనకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. తొలుత చినాబ్? రైల్వే వంతెన వద్దకు చేరుకున్న ప్రధాని వ్యూ పాయింట్ నుంచి వంతెనను పరిశీలించారు. తర్వాత ప్రాజెక్టుకు సంబంధించిన విశేషాలను అధికారులు ఫొటో ప్రజంటేషన్ ద్వారా మోదికి వివరించారు. ఐకానిక్ బ్రిడ్జ్ వద్ద ఏర్పాటు చేసిన రైల్వే మ్యూజియంను ప్రధాని సందర్శించారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టు నిర్మాణంలో పాల్గొన్న ఇంజినీర్లు, కార్మికులతో కూడా ప్రధాని ముచ్చటించారు. కట్రా-శ్రీనగర్, కశ్మీర్-కట్రా వందేభారత్ రైళ్లకు ప్రధాని మోదీ పచ్చజెండా ఊపారు.

## ఏపీ సర్కార్ కసరత్తు.. ఇక, రేషన్ బదులు నగదు..!

ఢిల్లీ: రేషన్ బదులు నగదు ఇచ్చే విషయంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.. ఏపీలో గతంలో ఉన్న విధానానికి స్వస్తి చెప్పా.. ఈ నెల 1వ తేదీ నుంచి షాపుల ద్వారా రేషన్‌ను పంపిణీ చేస్తోంది కూటమి సర్కార్.. ఈ క్రమంలో ప్రభుత్వం ముందుకు మరో కీలక ప్రతిపాదన వచ్చిందట.. ఒకవేళ ఎవరైనా రేషన్ వద్దనుకుంటే.. వారికి డబ్బులు ఇవ్వాలనే ఆలోచన చేస్తోందట.. ఈ దిశగా రేషన్ బియ్యం తీసుకునే విధానంలో మార్పులు చేయడంపై దృష్టి సారించింది ప్రభుత్వం.. ఇక, బియ్యం వద్దనుకునే వారికి ఆ డబ్బులు కాకుండా.. అందుకు సరిపడా నిత్యావసర వస్తువులు ఇవ్వాలనే ప్రతిపాదనలు కూడా వచ్చినట్టుగా తెలుస్తోంది.. మరోవైపు, సీఎం నారా చంద్రబాబు నాయుడు.. ఈ నెల 1న కోనసీమ జిల్లా పర్యటనలో బియ్యం వద్దనుకునే వారికి డబ్బులు ఇస్తామని ప్రకటించిన విషయం విదితమే.. రేషన్ బదులు నగదు ఇచ్చే విషయంపై కసరత్తు ప్రారంభించిన ఏపీ ప్రభుత్వం.. ఇతర రాష్ట్రాల్లో ఉన్న పద్ధతులకు సంబంధించి అధ్యయనం చేస్తోందట.. గతంలో పాండిచ్చేరి ప్రభుత్వం అమలు చేసిన వివరాలు సేకరిస్తున్నారు అధికారులు.. ఒక వేళ రేషన్ బదులుగా నగదు ఇస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి అందే సహకారంపై కూడా దృష్టి సారించింది ఏపీ ప్రభుత్వం.. అయితే, అక్రమ బియ్యం అరికట్టడానికి రేషన్ బదులు నగదు అమలు కూడా మంచిదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.. దీంతో, సాధ్యాసాధ్యాలపై ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది.. దీనిపై త్వరలో స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు..

### వైఎస్సార్‌సీపీ నేత నారాయణరెడ్డి
## కుటుంబానికి వైఎస్ జగన్ పరామర్శ

అరెస్టు సమయంలో డబ్బులు ఇవ్వకపోవడంతో పోలీసులు తీవ్రంగా హింసించారని వైఎస్ జగన్‌కు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు





వైఎస్సార్ జిల్లా: వైఎస్సార్‌సీపీ నేత నారాయణరెడ్డి కుటుంబాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. పార్టీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఫోన్ నుంచి కుటుంబ సభ్యులతో మాట్లాడిన వైఎస్ జగన్.. నారాయణరెడ్డి ఆత్మహత్యకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఖాజీపేట మండలం దుంపలగట్టుకు చెందిన నారాయణరెడ్డిపై అక్రమంగా గంజాయి కేసు పెట్టి జైలుకు పంపడంతో ఆయన పరువు పోయిందని ఆత్మహత్యకు పాల్పడ్డారు. అరెస్టు సమయంలో డబ్బులు ఇవ్వకపోవడంతో పోలీసులు తీవ్రంగా హింసించారని వైఎస్ జగన్‌కు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. పూలు అమ్ముకుని జీవించే నారాయణరెడ్డి మరణంతో భార్య, ఇద్దరి పిల్లల భవిష్యత్తు అంధకారంగా మారింది. అధైర్య పడొద్దని కుటుంబ సభ్యులను వైఎస్ జగన్ ఓదార్చారు. వారి కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## మోదీజీ.. నాకు ప్రమోషన్ ఎప్పుడు?: ప్రధానిని అడిగిన సీఎం

ఇంటర్నెట్‌డెస్క్: ప్రధాని మోదీ తనను త్వరలో ప్రమోట్ చేస్తారని ఆశిస్తున్నట్లు జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా అన్నారు. శుక్రవారం జమ్మూకశ్మీర్ పర్యటనకు వెళ్లిన మోదీ వద్ద ఆయన రాష్ట్ర హోదా అంశాన్ని ప్రస్తావించారు. ఆ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. “2014లో మీరు ఇక్కడికి వచ్చినప్పుడు నేను రాష్ట్రానికి సీఎంగా ఉన్నాను. నేను ఇప్పుడు ఒక కేంద్రపాలిత ప్రాంత సీఎంగా డిమోట్ అయ్యాను. అప్పుడు రైల్వేశాఖ సహాయమంత్రిగా ఉన్న వ్యక్తికి.. లెఫ్టినెంట్ గవర్నర్ గా ప్రమోషన్ వచ్చింది. త్వరలో నాకు ప్రమోషన్ వస్తుందని ఆశిస్తున్నా. దీన్ని సరిదిద్దడానికి ఎక్కువ సమయం పట్టదనుకుంటున్నాను” అని ఒమర్ అబ్దుల్లా మాట్లాడారు. ప్రస్తుతం జమ్మూకశ్మీర్ ఎల్‌జీగా మనోజ్ సిన్హా ఉన్నారు. జమ్మూకశ్మీర్ పూర్తిస్థాయి రాష్ట్రంగా ఉన్నప్పుడు 2009 నుంచి 2014 వరకు ఒమర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2019లో ఆర్టికల్ 370ని రద్దు చేయడంతో పాటు జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా మారుస్తూ కేంద్రం సంచలన నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. జమ్మూకశ్మీర్‌కు గతేడాది జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సీ)-కాంగ్రెస్ కూటమి విజయం సాధించగా.. కేంద్రపాలిత ప్రాంతంగా మారిన జమ్మూకశ్మీర్‌కు తొలి సీఎంగా ఒమర్ అబ్దుల్లా బాధ్యతలు స్వీకరించారు. అప్పటినుంచి రాష్ట్ర హోదాకోసం డిమాండ్ చేస్తూనే ఉన్నారు. అయితే ఇటీవల పహల్గాం ఉగ్రదాడి తర్వాత 26 మంది ప్రాణాలను అడ్డం పెట్టుకొని తాను జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను డిమాండ్ చేయబోనని ఆయన వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. “పహల్గాం ఘటన తర్వాత ఏ ముఖం పెట్టుకొని రాష్ట్రహోదాను డిమాండ్ చేయాలి. నావి అంత చౌకబారు రాజకీయాలు కావు. గతంలో రాష్ట్ర హోదా అడిగాం.. భవిష్యత్తులో కూడా అడుగుతాం. కానీ, 26 మంది చనిపోయారు.. ఇప్పుడు రాష్ట్ర హోదా ఇవ్వండి అని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటు” అని గతంలో వ్యాఖ్యానించారు. తాజాగా చినాబ్ వంతెన ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రధాని ఎదుట మళ్లీ తన డిమాండ్ వినిపించారు.

## ఎట్టకేలకు ఢిల్లీ సీఎంకు అధికారిక నివాసం కేటాయింపు

ఇంటర్నెట్‌డెస్క్: ఢిల్లీ సీఎం రేఖా గుప్తా కు అధికారిక నివాసాన్ని గుర్తించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి దాదాపు 100 రోజుల తర్వాత ఆమెకు కొత్త బంగ్లాను కేటాయించారు. ఇది ఆమె నియోజకవర్గానికి దగ్గరగా ఉన్న సివిల్ లైన్స్‌లోని రాజ్ నివాస్ మార్గంలో ఓ బంగ్లా. ఈ క్రమంలోనే డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ బిష్ట్‌కు, సాంఘిక సంక్షేమ మంత్రి రవీంద్ర ఇంద్రరాజ్‌లకు కూడా ఇక్కడే బంగ్లాలు కేటాయించారు. గతంలో ఆప్ నేత మనీశ్ సిసోదియా ఉన్న మధుర రోడ్డులోని ఇంటిని పర్యావరణ మంత్రి మంజీందర్ సింగ్ ఇకపై ఉపయోగించనున్నారు. భాజపా ప్రభుత్వంలోని కొత్త ఎంపీలందరికీ ఇప్పటికే కొత్త నివాసాలను కేటాయించారు. సీఎం ప్రస్తుతం షాలిమార్ బాగ్‌లోని తన నివాసం నుంచే విధులు నిర్వర్తిస్తున్నారు. దీంతో అక్కడికి వచ్చే సందర్శకులు, వీఐపీలు, సీనియర్ అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాక సచివాలయానికి వెళ్లేందుకు రోజూ 25 కిలోమీటర్లు ఆమె ప్రయాణించాల్సి వస్తోంది. ఆమె నియోజకవర్గానికి దగ్గరగా ఉన్న సివిల్ లైన్స్ లేదా లుటియెన్స్ ప్రాంతాలకు అధికారులు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. కాగా.. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా పనిచేసిన సమయంలో సివిల్ లైన్స్‌లో 6 ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్ బంగ్లాను అధికారిక నివాసంగా ఉపయోగించేవారు. ఆ బంగ్లాను ‘శీష్ మహల్ (అద్దాల మేడ) ’గా భాజపా అభివర్ణించింది. దీంతో ఆ బంగ్లాలోకి వెళ్లేందుకు భాజపా సీఎం విముఖత వ్యక్తంచేశారు.

## తొక్కిసలాట ఘటన.. ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ అరెస్ట్

బెంగళూరు: ఆర్సీబీ విజయోత్సవ పరేడ్ వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనపై దర్యాప్తును పోలీసులు వేగవంతం చేశారు. ఈ క్రమంలోనే తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సొసాలేను శుక్రవారం అరెస్టు చేశారు. ముంబయికి వెళ్తుండగా బెంగళూరు ఎయిర్‌పోర్టులో అరెస్టు చేసి విచారణకు తరలించారు. నిఖిల్‌తో పాటు విజయోత్సవ ఈవెంట్ నిర్వాహక సంస్థ డీఎన్‌ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ముగ్గురు సిబ్బందిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆర్సీబీ టీమ్ మేనేజ్‌మెంట్ నిఖిల్ కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ విజయోత్సవ ఈవెంట్‌ను కూడా డీఎన్‌ఏ సంస్థతో కలిసి ఆయనే సమన్వయం చేసినట్లు పోలీసులు చెబుతున్నారు.

అభిమాని.. గుండె నిండా గాయాలు

బుధవారం సాయంత్రం చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా.. 50 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే. విజయోత్సవ ర్యాలీ నిర్వహణపై చేసిన భిన్నమైన ప్రకటనలే ఈ దుర్ఘటనకు ప్రధాన కారణమంటూ సామాజిక మాధ్యమాల్లో చర్చలు మొదలయ్యాయి. అందరినీ ఏకకాలంలో అనుమతించటం వల్ల ఈ తొక్కిసలాట జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అటు కర్ణాటక హైకోర్టు కూడా ఘటనను సుమోటోగా పరిగణించి విచారణ జరిపింది. లక్షలమంది క్రీడాభిమానులతో ముడిపడిన కార్యక్రమాన్ని నిర్వహించటంలో వైఫల్యం ఎవరిదో తేల్చిచెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే కోర్టు సూచనతో రాష్ట్ర ప్రభుత్వం తొక్కిసలాట ఘటన దర్యాప్తునకు సీఐడీ పోలీసులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. ఘటనకు కర్ణాటక క్రికెట్ సమాఖ్య, ఆర్సీబీ ప్రతినిధులను బాధ్యులుగా పేర్కొంటూ తక్షణమే అరెస్టు చేయాలని ఆదేశించింది. ఈ క్రమంలోనే తాజా అరెస్టులు చోటుచేసుకున్నాయి.

### హైదరాబాద్ నాలాలపై కొరడా
## హైడ్రా కమిషనర్ రంగనాథ్ ‘స్పెషల్ ఆపరేషన్’

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో నాలాల సమస్యపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నాలాలపై జరుగుతున్న ఆక్రమణలను అరికట్టేందుకు, ఇప్పటికే ఉన్న వాటిని తొలగించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టనున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ మేరకు నగరంలోని నాలాలపై ఒక ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. రాబోయే నాలుగు నెలల పాటు నాలాల అంశంపైనే పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించనున్నట్లు కమిషనర్ రంగనాథ్ వివరించారు. ముఖ్యంగా నగరంలో వరద నీరు తరచుగా నిలిచిపోయే ప్రాంతాలను గుర్తించి, వాటిపై ప్రత్యేకంగా అధ్యయనం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అధ్యయనం ద్వారా సమస్య మూలాలను కనుగొని, శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. నాలాలు, ఇతర నీటి వనరులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రంగనాథ్ హెచ్చరించారు. ముఖ్యంగా నాలాలపై అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, వాటిని తక్షణమే తొలగిస్తామని ఆయన తేల్చి చెప్పారు. అయితే, పేదలు నివాసం ఉంటున్న నిర్మాణాల విషయాన్ని మానవతా దృక్పథంతో పరిశీలించి, ఆ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఈ దిశగా చర్యలు ప్రారంభమయ్యాయని, దానికి ఉదాహరణగా రసూల్‌పురా నాలాపై ఉన్న అక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగించినట్లు కమిషనర్ రంగనాథ్ గుర్తు చేశారు. నగరంలో నాలాల వ్యవస్థను పరిరక్షించి, వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా తమ ప్రణాళికలు కొనసాగుతాయని ఆయన దృఢంగా చెప్పారు.

## ఏపీ మద్యం కేసు.. కీలక విచారణ వాయిదా

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టిస్తున్న మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వారం జరగాల్సి ఉన్న కోర్టు విచారణ మరోసారి వాయిదా పడింది. బెయిల్ ఇవ్వాలని నిందితులు దాఖలు చేసిన పిటిషన్లపై విజయవాడ కోర్టులో విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వంటి దర్యాప్తు సంస్థలు ఈ ప్రతిష్ఠాత్మక కేసులో తమ విచారణను ముమ్మరం చేసిన నేపథ్యంలో ఈ వాయిదా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇదిలాఉంటే... ఈ మద్యం కుంభకోణం దర్యాప్తులో మరిన్ని కీలక అంశాలు వెలుగుచూస్తున్నాయి. ఈ కేసులో రాజ్ కసిరెడ్డితో పాటు మాజీ సీఎం వైఎస్ జగన్ మాజీ కార్యదర్శి కె. ధనుంజయ రెడ్డి, అలాగే పి. కృష్ణ మోహన్ రెడ్డిలు ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. కాగా, ఇతర నిందితుల రిమాండ్ నివేదికలలో వీరి పేర్లు వెలుగులోకి రావడంతో, ధనుంజయ రెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డిలతో పాటు భారతీ సిమెంట్స్ డైరెక్టర్ గోవిందప్ప ముందస్తు బెయిల్ కోరుతూ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, వారికి ఊరట లభించలేదు. హైకోర్టు వారి పిటిషన్లను తిరస్కరించింది.

## భారత్‌లో మళ్లీ కరోనా వ్యాప్తి:.. 5,300 దాటిన యాక్టివ్ కేసులు

ఢిల్లీ: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి ఆందోళనకరంగా మారుతోంది. కొంతకాలంగా తగ్గుముఖం పట్టిన మహమ్మారి, తిరిగి విజృంభిస్తుండటంతో ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య ఐదు వేల మార్కును దాటింది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ రోజు ఉదయం 8 గంటలకు విడుదల చేసిన తాజా సమాచారం ప్రకారం పలు కీలక వివరాలు వెల్లడయ్యాయి. గడిచిన 24 గంటల వ్యవధిలో దేశవ్యాప్తంగా 498 కొత్త కరోనా కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. నలుగురు వ్యక్తులు ఈ వైరస్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో, దేశంలో ఇప్పటివరకు కొవిడ్ కారణంగా మరణించిన వారి మొత్తం సంఖ్య 55కు చేరింది. ప్రస్తుతం దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 5,364గా ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు. కొత్తగా నమోదైన మరణాల్లో రెండు కేరళలో, పంజాబ్ మరియు కర్ణాటక రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పున మరణించినట్లు ఆరోగ్య శాఖ నివేదిక పేర్కొంది. క్రియాశీల కేసుల విషయానికొస్తే, కేరళలో అత్యధికంగా 1,679 యాక్టివ్ కేసులు ఉన్నాయి. కేరళ తర్వాత గుజరాత్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ రాష్ట్రాలు అధిక సంఖ్యలో యాక్టివ్ కేసులతో తర్వాత స్థానాల్లో ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

## సీఎం రేవంత్‌తో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి కీలక భేటీ..

మొదటి పేజి తరువాయి



అలాగే ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ)కి సంబంధించిన వివిధ కమిటీల నియామకం వంటి కీలక అంశాలపై వీరిద్దరూ సమాలోచనలు జరిపినట్లు తెలుస్తోంది. మీనాక్షి నటరాజన్ గత పది రోజులుగా పార్టీ నేతలతో విస్తృతంగా సమీక్షలు నిర్వహిస్తున్నారు.

# ఏడాదిలో రూ.1.59 లక్షల కోట్ల పెట్టుబడులు

మొదటి పేజి తరువాయి

వాటి ఆధారంగా సుమారు 1,26,519 మంది యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని అంచనా. ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చి సరిపెట్టకుండా.. నిర్దేశిత వ్యవధిలో వాటిని పూర్తిచేసేలా పర్యవేక్షించేందుకు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేసింది.

ఇక వెలుగుల సీమ

సీమ ‘విద్యుత్ పుంత’ కాబోతోంది. 27 భారీ సౌర, పవన, పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టులు (పీఎస్‌పీ), బ్యాటరీ స్టోరేజి ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. 16వేల మెగావాట్లకు పైగా విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు కాబోతున్నాయి. వాటిద్వారా రూ.లక్షల కోట్ల విదేశీ పెట్టుబడులు సీమ జిల్లాకు రాబోతున్నాయి. అవన్నీ పూర్తయితే విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల హబ్‌గా మారుతుంది.

### నడవాలకు.. పారిశ్రామిక కళ

హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక నడవాలో ఓర్వకల్లు నోడ్‌ను రూ.2786.10 కోట్లతో అభివృద్ధి చేస్తోంది. ఇక్కడి పరిశ్రమల నీటి అవసరాలు తీర్చేందుకు రూ.200 కోట్లతో 57 కి.మీ. పైపులైన్ ఏర్పాటుచేస్తోంది. ఓర్వకల్లులో జపాన్‌కు చెందిన ఇటోయె మైక్రోటెక్నాలజీ కార్పొరేషన్, మన దేశానికి చెందిన హైడ్రెస్ గ్రూప్, బీఎన్ గ్రూప్‌లు సంయుక్తంగా రూ.14వేల కోట్లతో సెమీకండక్టర్ తయారీ పరిశ్రమను నెలకొల్పనున్నాయి. దీనిద్వారా 2వేల మందికి ఉపాధి లభించనుంది. ఓర్వకల్లులో పీపుల్ టెక్ ఎంటర్‌ప్రైజెస్ 1200ఎకరాల్లో రూ.13వేల కోట్ల పెట్టుబడితో ‘ఈవీ పార్క్’ ఏర్పాటుకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచంలో తొలి ‘సమీకృత పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టు’(ఐ.ఆర్.ఇ.పి.)ను రూ.24 వేల కోట్లతో గ్రీన్‌కో సంస్థ కర్నూలులో ఏర్పాటుచేస్తోంది. సౌర, పవన, పీఎస్‌పీ ప్రాజెక్టుల ద్వారా 6వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి వస్తుంది. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా కొప్పర్తి నోడ్‌ను రూ.2137 కోట్లతో అభివృద్ధి చేస్తారు. సత్యవేడులో రిజర్వ్ ఇన్‌ఫ్రాసిటీ, కుప్పంలో 2 వేల ఎకరాల్లో పారిశ్రామిక పార్కు అనంతపురం జిల్లా బేతపల్లిలో రెన్యూ సంస్థ ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ కాంప్లెక్స్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది.

విమానాశ్రయాలు.. విమానాలూ పెరిగాయి

కొత్తగా కుప్పంలో విమానాశ్రయ నిర్మాణానికి శరవేగంగా భూసేకరణ జరుగుతోంది. ఈ ఏడాదిలో నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశం ఉంది. అనంతపురం జిల్లా తాడిపత్రి దగ్గర ఎయిర్‌స్ట్రిప్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రతిపాదించింది. కర్నూలులోని ఓర్వకల్లులో విమానాశ్రయం గత తెదేపా హయాంలోనే దాదాపు పూర్తయింది. రాత్రివేళల్లో విమానాల రాకపోకలకు వీలుగా రూ.13 కోట్లతో అభివృద్ధి పనులను ప్రస్తుతం చేపట్టింది. కర్నూలు నుంచి విజయవాడకు వారంలో మూడు రోజుల పాటు కొత్త విమాన సర్వీసులు జులై రెండో తేదీ నుంచి అందుబాటులోకి రానున్నాయి. కడప విమానాశ్రయానికి గతంలో రెండు విమాన సర్వీసులు నడుస్తుండగా.. ఇప్పుడు వాటి సంఖ్య నాలుగుకు పెరిగింది.

ఇతర ముఖ్య ప్రాజెక్టులు

కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు భవనాలను పరిశీలించిన అధికారులు, కర్నూలును స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు రూ.12.30 కోట్లతో అభివృద్ధి , కర్నూలులో రూ.120 కోట్లతో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం, పులివెందుల నియోజకవర్గంలోని 299 గ్రామాలకు వాటర్‌గ్రిడ్ కింద తాగునీరు అందించేందుకు రూ.480 కోట్లతో పనులు, బద్వేలు-నెల్లూరు మధ్య రూ.3653 కోట్లతో నాలుగు వరుసల జాతీయ రహదారి పనులు

నాడు కియా.. నేడు బీఈఎల్

గత తెదేపా ప్రభుత్వం కియా పరిశ్రమ తీసుకొచ్చి వాహనరంగంలో ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చింది. ఈసారి భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్), కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్ వంటి రక్షణరంగ పరిశ్రమలను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోంది. అనంతపురం జిల్లా పాలసముద్రంలో దేశంలోనే అతిపెద్ద డిఫెన్స్ సిస్టమ్స్ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌ను ఏర్పాటుచేస్తోంది. భారత్ ఫోర్జ్ లిమిటెడ్ అనుబంధ సంస్థ కళ్యాణి గ్రూప్ రక్షణ, ఏరోస్పేస్ పరికరాల తయారీ పరిశ్రమను ఏర్పాటుచేయనుంది.

సీమకు గోదావరి జలాలు

పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు ద్వారా బనకచర్ల కాంప్లెక్స్‌కు 200 టీఎంసీల నీటిని మళ్లించేలా ప్రతిపాదన రూపొందించింది. ఆ నీటిని రాయలసీమ సాగు, తాగు అవసరాలకు వినియోగించాలన్నది ప్రభుత్వ ఆలోచన. ఈ ప్రాజెక్టు కోసం రూ.81,900 కోట్లు ఖర్చవుతుందని అంచనా.

కడప ప్రజల ఉక్కు కల తీరబోతోంది

సొంత జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ఐదేళ్లలో రెండుసార్లు జగన్ శంకుస్థాపన చేసినా.. కడప ప్రజల ఉక్కు కల సాకారం కాలేదు. దాన్ని కూటమి ప్రభుత్వం నెరవేర్చబోతోంది. ఇటీవల కడపలో జరిగిన మహానాడు వేదికగా త్వరలో కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు.

# కాళేశ్వరం సమాచారమంతా వాళ్లిద్దరి వద్దే




కాళేశ్వరం ప్రాజెక్టు సమాచారమంతా కేసీఆర్, హరీశ్‌రావు వద్దే ఉందన్నారు. ఇందులో ఆర్థిక శాఖ పాత్ర పెద్దగా లేదని చెప్పారు. ఆ శాఖకు అన్ని విషయాలూ తెలియవని పేర్కొన్నారు. “కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో నా పాత్రేమీ లేదు. ప్రాజెక్టు రీ డిజైనింగ్ కోసం క్యాబినెట్ సబ్ కమిటీని కేసీఆర్ ఏర్పాటు చేశారు. దీనికి అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు ఛైర్మన్‌గా ఉన్నారు. నీటి లభ్యత అంశాన్ని దృష్టిలో పెట్టుకొని మేడిగడ్డ వద్ద ఆనకట్ట నిర్మాణం చేపట్టారు. ఆనకట్టల నిర్మాణం సాంకేతిక నిపుణులకు సంబంధించిన అంశం. ఆ నిర్మాణంపై రాజకీయ నాయకులకు ఏం తెలియదు. రూ.63 వేల కోట్లతో మొదట కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రతిపాదన చేశారు. తర్వాత అనేక కారణాలతో ప్రాజెక్టు వ్యయం రూ.82 వేల కోట్లకు పెరిగింది. ఇవాళ కమిషన్ ఆర్థికపరమైన అంశాలపై ప్రశ్నలు అడిగింది. కాళేశ్వరం కార్పొరేషన్ రుణాలపై ఆర్థిక శాఖ ప్రమేయం ఉందా అని అడిగారు. దీనిపై ఆర్థిక శాఖకు ఏమాత్రం సంబంధం లేదు. ఇది పూర్తిగా ఇరిగేషన్ శాఖకు సంబంధించినది. నా కణతపై తుపాకీ పెట్టినా సరే.. నిజమే మాట్లాడతా. తప్పుఒప్పులు ఎవరివో తెలంగాణ ప్రజలు తేలుస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రిపోర్టులు బయటపెట్టాలి. కాళేశ్వరం అంశాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దు. ప్రాజెక్టు నష్టాలకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి.. కఠినంగా శిక్షించాలి. ఈ ప్రాజెక్టు తన మానస పుత్రిక అని కేసీఆర్ వందల సార్లు చెప్పారు. ఏ పార్టీలో ఉన్నా, ఏ పదవిలో ఉన్నా నైతిక విలువలు పాటించా” అని ఈటల రాజేందర్ అన్నారు.

కమిషన్ ఎదుట ఈటల తెలిపిన అంశాలివే..!.. క్యాబినెట్ నిర్ణయం మేరకే ఆనకట్టల నిర్మాణం జరిగిందని ఆయన కాళేశ్వరం కమిషన్‌కు ఈటల చెప్పినట్లు సమాచారం. సాంకేతిక కమిటీ, క్యాబినెట్ కమిటీ సిఫార్సు మేరకు క్యాబినెట్ నిర్ణయం జరిగిందని చెప్పారు. సీడబ్ల్యూసీ, మహారాష్ట్ర అభ్యంతరాల దృష్ట్యా ప్రాజెక్టు లొకేషన్‌ను తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చినట్లు చెప్పారు. నిధుల కొరత దృష్ట్యా కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పారిశ్రామిక, తాగునీటి వినియోగంపై డబ్బు వసూలు చేయాలని డీపీఆర్‌లో ఉందని చెప్పారు. బ్యారేజీల నిర్మాణంలో ఆర్థిక క్రమశిక్షణ లోపించిందా అని ఈటలను కమిషన్ ప్రశ్నించింది. నిర్మాణ అంశాలన్నీ నీటిపారుదల శాఖ కిందకే వస్తాయని ఈటల బదులిచ్చారు.

# శ్రీ లలిత నాట్య కళా నికేతన్ వారి వార్షికోత్సవ వేడుకలకు హాజరైన - హరీష్ బాబు





ఉమ్మడి అనంతపూర్ జిల్లా బ్యూరో "నరేంద్ర"(శుభోదయం న్యూస్): ధర్మవరం పట్టణంలోని పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో శుక్రవారం శ్రీ లలిత నాట్య కళా నికేతన్ వారి వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు నాట్య విద్యార్థులకు నిర్వహించిన 45 రోజుల వేసవి శిక్షణా శిబిర ముగింపు కార్యక్రమానికి సంబంధించి ఘనంగా జరగడం విశేషం. ఈ కార్యక్రమానికి శ్రీ లలిత నాట్య కళా నికేతన్ అధినేత బాబు బాలాజీ దత్తలూరి అధ్యక్షత వహించగా, వారి ఆహ్వానంపై ముఖ్య అతిథిగా మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ %-% భరత నాట్యంలాంటి ప్రాచీన భారతీయ నాట్య కళలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు. ఇవి భవిష్యత్తు తరాలకూ మార్గదర్శకంగా నిలుస్తాయి. చిన్నారులు ఈ విద్యను నేర్చుకుంటూ, ప్రదర్శనలు ఇస్తున్న తీరు గర్వకారణం, అని ప్రశంసించి. ప్రతిభను వెలికితీసేలా రూపొందించిన శిక్షణా శిబిరానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు గొట్లూరు చంద్ర, చెన్నమ్మశెట్టి జగదీశ్, పోతుకుంట రాజు, జూటూరు వెంకటేష్, స్థానిక ప్రముఖులు, తల్లిదండ్రులు, నాట్యప్రేమికులు భారీగా పాల్గొన్నారు.

# పెద్దన్న వారి పల్లి గ్రామము నందు "శ్రీకృష్ణుని దేవస్థానం "ప్రారంభోత్సవం




ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర"(శుభోదయం న్యూస్) : కదిరి నియోజకవర్గం పెద్దన్న వారి పల్లి గ్రామము నందు శ్రీకృష్ణుని దేవస్థానం ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు కాంగ్రెస్ బీసీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నచ్చు బాలకృష్ణ యాదవ్ హాజరు కావడం జరిగింది.దేవస్థానం నిర్మాణంలో మా అమ్మ కీ.శే. నచ్చు పాపులమ్మ జ్ఞాపకార్థం విరాళం ఇచ్చి భాగస్వామిని కావడం తక్కువ సమయంలో నిర్మాణం జరిగి ఈరోజు ప్రారంభోత్సవంలో అతిథిగా పాల్గొనడం అదృష్టంగా భావిస్తూ, ఈ బృహత్తర కార్యక్రమం ను ముందు ఉండి నిర్వహించి పూర్తి చేసిన , నన్ను ఈ కార్యక్రమం లో నన్ను భాగస్వామిని చేసి, నన్ను అతిథి గా ఆహ్వానించి, స్వామి వారి శేష వస్త్రం , తీర్థ ప్రసాదములు అందించిన మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మర్రి రామయ్య యాదవ్ కి, గ్రామ ప్రజలకు, యాదవ బంధువులకు హృదయపూర్వక నమస్కారములు.

# ప్యాచ్ లు ఊడిపోతున్న ప్యాచ్ వర్కులు

# నాణ్యతలేని ప్యాచ్ వర్క్ లు




బల్లికురవ, శుభోదయం న్యూస్ : బల్లికురవ నుంచి కొనిదన వెళ్లే ఆర్‌బి రోడ్డు, బల్లికురవ నుంచి సంతమాగులూరు వెళ్లే ఆర్‌బి రోడ్డు ఇటీవల వేసిన ప్యాచ్ వర్క్ లు కనీస నాణ్యత లేకుండా మూడు నాలా ముచ్చటగా అన్నట్టుగా ఉంది. రోడ్డు వేసి కనీసం మూడు నెలలైనా అవ్వకుండా మొత్తం తారు లేచిపోయి తెల్లటి దువ్వ కనిపిస్తుందని ద్విచక్ర వాహనంపై వెళ్లాలంటే గుంతల్లో వాహనదారులు ఇబ్బంది పడుతున్నామని తెలుపుతున్నారు. కనీసం నాణ్యత లేకుండా బిల్లుల కోసమే రోడ్డు నిర్మాణం చేపట్టారని వాహనదారులు వాపోతున్నారు. ఈ వర్కులకు నాణ్యతల పరిశీలించకుండా బిల్లును ఎలా చెల్లిస్తారని గ్రామస్తులు వాహనదారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

# ఓ సామాన్య కార్యకర్త స్థాయి నుండి మండల ఉపాధ్యక్షులుగా - వడ్ల బస్వరాజు.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలం కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నూతనంగా బీర్కూర్ పూర్తి కమిటీ నియమించారు. బీర్కూర్ పట్టణానికి చెందిన వడ్ల బసవరాజు ఓ సామాన్య కార్యకర్త స్థాయి నుండి మండల ఉపాధ్యక్ష స్థాయికి ఎదిగిన వడ్ల బసవరాజు. ఆయన మాట్లాడుతూ నా పైన నమ్మకం తో ఇంతటి అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిప్యారు

# మండల బీజేపీ పూర్తి కమిటీలు నియామకం



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):బీర్కూర్ మండల బిజెపి పూర్తి కమిటీ నియామకం నిన్న కామారెడ్డి బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా సమావేశం ముగించుకొని కామారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు గారి ఆదేశాల మేరకు ఈరోజు బీర్కూరు మండల పూర్తి కమిటీ నియమించడం జరిగింది. మండల ప్రధాన కార్యదర్శిలుగా మల్లెల యోగేష్, బొంతల శ్రీనివాస్ లను నియమించడం జరిగింది. అలాగే మండల ఉపాధ్యక్షులుగా , చేపూరి హనుమాన్లు ,వడ్ల బసవరాజు, నక్క ప్రణయ్, నూకల రాము నీ నియమించడం జరిగింది వీరుతో పాటు 35 మంది తో కూడిన మండల కార్యవర్గన్ని ఎన్నుకోవడం జరిగింది అని బీర్కూరు మండల బిజెపి అధ్యక్షుడు నాగేల్ల సాయికిరణ్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది రానున్న స్థానిక ఎన్నికల్లో పూర్తిస్థాయిలో అన్ని సర్పంచ్ , ఎంపిటిసి స్థానాలు కైవసం చేసుకుంటాం అని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం

# కొండా దంపతుల ఆదేశాల మేరకు కొండ కానుక




పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్): కొండా కానుకలను అందజేసిన కడిదెల కట్టస్వామి యాదవ్ (కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 17వ డివిజన్ గాడేపల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీ మిరియాల స్వరూప ఐలయ్య యాదవ్ గార్ల ద్వితీయ పుత్రుడు చి"ఈశ్వర్ అనూష లా వివాహ మహోత్సవ కార్యక్రమం కుచన గార్డెన్ ఆశలపల్లి నెక్కొండ రోడ్ యందు పరకాల నియోజకవర్గం సంగెం మండలం ఆశలపల్లి గ్రామ వాస్తవ్యులు న్యాల యాకలక్ష్మి కుమారస్వామి యాదవ్ కనిష్ఠ పుత్రుడు చి"శివాజీ నవ్య లా వివాహ మహోత్సవ కార్యక్రమం ఎం ఎస్ ఫంక్షన్ హల్ శ్రీ నగర్ పర్వతగిరి యందు పరకాల నియోజకవర్గం వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 17వ డివిజన్ బొల్లికుంట గ్రామ వాస్తవ్యులు శ్రీ బొల్లెబోయిన కొమురమ్మ ముత్యాలు యాదవ్ ప్రథమ పుత్రిక చి"అనూష ఈశ్వర్ లా వివాహ మహోత్సవ కార్యక్రమం కుచన గార్డెన్ యందు ఈ కార్యక్రమంలో మందడి లక్ష్మారెడ్డి (కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి)తీగల రాజేష్(టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్)కడారి శ్రీనివాస్ యాదవ్ (ఏఐసీసీ ఏంట్రోల్ సభ్యులు) పసునూరి కుమారస్వామి(చిన్ని)17వ డివిజన్ ఎస్సి సెల్ అధ్యక్షులు) (ఉడుత అనిల్ యాదవ్ (సంగెం మండల యూత్ నాయకులు )కడిదెల రామకృష్ణ యాదవ్ (17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు )మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవ దంపతులను ఆశీర్వదించిన పరకాల మాజీ మున్సిపల్ చైర్మన్ సోదా



పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్): పరకాల పట్టణంలోని సీఎస్ఐ కాలనీకి చెందిన బొచ్చు కుమార్ - కరుణ దంపతుల కూతురు మరియు ఆకునూరి విజయ్ కుమార్ -పుష్పలీల దంపతుల కుమారుడు నివేదిత - ఇమ్మానియేల్ రాజ్ గార్ల వివాహ మహోత్సవం సీఎస్ఐ చర్చిలో జరగగా ఈ కార్యక్రమానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు



మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ . తెలంగాణ ఆటో యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుడిమళ్ల రవికుమార్ , జిహెచ్ఎంసి 54వ డివిజన్ కార్పొరేటర్ సోదా కిరణ్ , పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి. మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, మార్క రఘుపతి గౌడ్, సమన్వయ కమిటీ సభ్యులు దుబాసి వెంకటస్వామి. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొమ్మ కంటి చంద్రమౌళి గారు.మాజీ డైరెక్టర్ పంచగిరి శ్రీనివాస్, మడికొండ ఆనంద్, బొచ్చు జెమిని తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ప్రతినెల వైద్య పరీక్షలు

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్న ప్రసన్నకుమారి



రామగుండం మండలం, రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్): రోగ లక్షణాలు లేకపోయినా ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అన్న ప్రసన్న కుమారి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు . వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం రామగుండం పట్టణ ఆరోగ్య కేంద్రంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం అపరిశుభ్ర పరిస్థితుల్లో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రతి నెలా పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు . ఈ సంధర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రామగుండం నగర



పాలక సంస్థ తరపున ఔట్ పేషంట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు షాదిక్ , సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా కమ్యూనిటి ఆర్గనైజర్లు శ్వేత , ఊర్మిళ , ప్రియ దర్శిని సానిటరీ జవాన్ సోమేశ్వర్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు

## కాంపల్లి సతీష్ జన్మదిన వేడుకలు ఎండిహెచ్‌డబ్ల్యూఎస్ ఆశ్రమంలో పిల్లలకు నోట్‌బుక్స్, పెన్నులు, పరీక్ష ప్యాడ్‌ల పంపిణీఅశోక్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంకు కూలర్ అందజేతఅమ్మపరివార్ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం




గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, సినీ హీరోల అభిమాన సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు కాంపల్లి సతీష్ జన్మదిన వేడుకలు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. కాంపల్లి సతీష్ పుట్టిన రోజును పురస్కరించుకొని గాంధీ నగర్‌లోని ఎండిహెచ్‌డబ్ల్యూఎస్ పిల్లల ఆశ్రమంలో పిల్లల మధ్య కాంగ్రెస్ పార్టీ 27వ డివిజన్ అధ్యక్షుడు కల్వల రంజిత్ ఆధ్వర్యంలో కాంపల్లి సతీష్ చేతుల మీదుగా కేక్ కట్ చేయించి, పిల్లలకు స్వీట్లు, నోట్‌బుక్స్, పెన్నులు, పరీక్షలు ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, తాజా మాజీ కార్పొరేటర్ బొంతల రాజేష్, సినీ హీరోల అభిమాన సంఘాల ఐక్య వేదిక




జిల్లా గౌరవ అధ్యక్షుడు, కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్, తాజా మాజీ కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ కాంపల్లి సతీష్ ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకుని గా, సినీ హీరోల అభిమాన సంఘాల ఐక్య వేదిక నాయకునిగా ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజ ల సమస్యలు పరిష్కరించడంలో తనవంతు బాధ్యత పోషిస్తూ కరోనా సమయంలో కూడా రామగుండం పారిశ్రామిక ప్రజలకు అనేక సమస్యల్లో ప్రజలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకునిగా ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల మనస్సుల్లో నిలిచిపోయారని, వారు ఏ కార్యక్రమం చేసిన నిస్వార్థంగా చేస్తుంటారని, సినీ హీరోల అభిమానుల ఐక్యం చేసి ప్రజలకు సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుంచారని, వారు చేసిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా కాంపల్లి సతీష్‌కి అంబేద్కర్, అబ్దుల్ కలాం, మహాత్మ జ్యోతి రావుపూలే, మానవతా వెలుగు జాతీయ అవార్డు తోపాటు దళిత రత్న అవార్డులు వచ్చాయని కొనియాడుతూ ఆపదలో ఉన్న వారికి తాను రక్తదానం చేయడంతోపాటు కాంపల్లి సతీష్ తన మిత్రులను, శ్రేయోభిలాషులను, సినీ హీరోల అభిమానులను రక్తదానం, చేసే విధంగా కృషి చేశారని, వారు చేస్తున్న రక్తదాన కార్యక్రమాలకు ఉత్తమ రక్తదాత అవార్డు కూడా వచ్చిందని, వారు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉంటూ ప్రజలకు మరింత సేవ చేయాలని కొనియాడారు. అశోక్ నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో 49వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బాలసాని స్వప్న తిరుపతి గౌడ్, అశోక్ నగర్ బస్తీవాసుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి, పిల్లలతో స్వీట్ల పంపిణీ చేయించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కాంపల్లి సతీష్ అంగన్‌వాడీ కేంద్రానికి కూలర్ అందించారు. అమ్మపరివార్ ఆశ్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పంజా అశోక్, పుల్లూరి మహేందర్ ఆధ్వర్యంలో వృద్ధులకు, పిల్లలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. మహంకాళి యూత్ ఆధ్వర్యంలో, గోదావరిఖనికా రాజా యూత్, సామ్రాట్ యూత్, సినీ హీరోల అభిమాన సంఘాల ఆధ్వర్యంలో అనేక చోట్ల కాంపల్లి సతీష్‌తో కేక్ కట్ చేయించి, యూత్ నాయకులు స్వీట్లు పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ వెంగళ పద్మ బాపు, 20వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కల్వల శిరీష సంజీవ్, సినీ హీరోల అభిమాన సంఘాల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శులు మేరుగు శ్రీనివాస్, మిడిదొడ్డి ప్రవీణ్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గద్దల శశిభూషణ్, బూడిద మహేందర్, పులి మహేష్, మహంకాళి యూత్ నాయకులు జంబోజు శ్రీనివాస్, రామకృష్ణ, కవ్వంపల్లి అనిల్, లిల్లీ, జుబేర్, గోదావరిఖని కా రాజా యూత్ అధ్యక్షులు కవ్వంపల్లి వినయ్, నాయకులు రఘు, ఎస్సీ, ఎస్టీ దళిత సంఘాల నాయకులు బుషిపాక సంతోష్, నాయకులు పెనగొండ శ్యాం, గాలిపల్లి రాజేష్, ఇందారపు అనిల్, ఐరిపల్లి రవి, కాయిత రమేష్, కాయిత సురేష్, వినయ్, అరవింద్, రాంబాబు, రాయమల్లు, బాలకృష్ణ, కుమార్, అధిక సంఖ్యలో నాయకులు, వివిధ డివిజన్ల ప్రజలు పాల్గొని, కాంపల్లి సతీష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# 26వ డివిజన్ మార్కండేయ కాలనీ లో 20 రోజులుగా సరఫరా కాని మున్సిపల్ త్రాగునీరు

## తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న కాలనీవాసులు



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్): రామగుండం అంటేనే అగ్నిగుండం ఇలాంటి ప్రాంతంలో నీటి కష్టాలు ఈ ప్రాంతానికి అనుకొని గోదావరినది ఉన్నప్పటికీ గత 20 రోజుల నుండి 26వ డివిజన్లో గల మార్కండేయ కాలనీకీ మంచినీటి సరఫరా రావడం లేదు. అసలే మే నెల అధిక ఎండలతో సతమతం అవుతున్న కాలనీవాసులకు నీటి కష్టాలు తప్పడం లేదు మున్సిపల్ వాటర్ సెక్షన్స్ సంబంధించిన సిబ్బంది మరియు అధికారులకు 20 రోజుల నుంచి విన్నవించుకున్నప్పటికీ వారు పట్టించుకునే పరిస్థితిలో లేరు కావున అడిషనల్ కలెక్టర్ మా యొక్క మంచినీటి కష్టాలను త్వరగా పరిష్కరించాలని కాలనీవాసుల విజ్ఞప్తి మరియు చోద్యం చూస్తున్న మున్సిపల్ వాటర్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని స్థానిక స్వచ్ఛంద సేవకులు నాగరాజు కోరారు.

## పర్యావరణాన్ని రక్షించడం మనందరి బాధ్యత
## బోర్డు మాజీ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్) జూన్ 6: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు "అమ్మపేరుతో ఒక మొక్క" కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఐదో వార్డు లోని సంజీవయ్యనగర్ వికర్స్ సెక్షన్ పార్కులో బిజెపి కార్యకర్తలు, నాయకులతో కలిసి మాజీ నామినేటెడ్ సభ్యుడు జన్యావుల రామకృష్ణ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణాన్ని రక్షించడం మనందరి బాధ్యత అని, అందుకు ప్రతిఒక్కరం కంకణ బద్ధమై ముందుకు సాగాలని సూచించారు, అలాగే ప్రతీ ఒక్కరు 5 మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని విజ్ఞప్తి చేశారు, అలాగే పర్యావరణాన్ని రక్షిస్తేనే మానవ జాతి మనుగడ సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సతీష్, ప్రశాంత్, వీరవర్ధన్, విజయ్, సంతోష్, శశికాంత్, శంకర్, నరేందర్, భూమన్న, కోటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మారితే గృహాలక్ష్మీ లబ్ధిదారులు మారతారా.?
## పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి.



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గృహలక్ష్మి పథకంలో నియోజకవర్గంలో ఎంపికైన లబ్ధిదారులను తీసేసి కాంగ్రెస్ పార్టీ అనుచరులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం ఆ పార్టీ దుశ్చర్యలకు నిదర్శనమని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సీఎం కేసీఆర్ చొరవతో పరకాల నియోజకవర్గంలో గృహలక్ష్మీ పథకానికి 3000మంది లబ్ధిదారులను ఎంపిక చేశాము నియోజకవర్గంలో గ్రామ గ్రామానికి అధికారులు తిరిగి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేశారు. జిల్లా కలెక్టర్ల చేతులమీదుగా పంపిణీ చేసిన మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అందచేయడం జరిగింది.అవి ఇప్పుడు చెల్లవా గృహలక్ష్మి పథకానికి ఎంపికైన లబ్ధిదారులు సొంతింటి నిర్మాణాన్ని చేపట్టి సగం పనులు పూర్తి చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అలవికానీ హామీలను, మోసపూరిత మాటలను నమ్మి ప్రజలు మోసపోయి ఆ పార్టీకి ఓట్లు వేయడంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గృహలక్ష్మి నిధులు ఆపేసింది తమకు న్యాయం చేయాలని ఎన్ని సార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్న పట్టించుకోకపోవడమే కాకుండ నిధులు ఇవ్వలేదు లబ్ధిదారులతో కల్సి పలుమార్లు జిల్లా కలెక్టర్లకు, ప్రభుత్వానికి విన్నపం చేశాము అయిన స్పందన లేకపోవడంతో కోర్టును ఆశ్రయించడంతో లబ్ధిదారులకు అనుకూలంగా స్పందించిన న్యాయస్థానం. గృహలక్ష్మి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో చేర్చి ఆర్థిక సాయం అందజేయాలని ఆదేశాలను సైతం కోర్టు జారీ చేసింది . బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో పార్టీలు చూడలేదు, ప్రాంతం చూడలేదు, కులం మతం చూడలేదు. వాళ్లు అర్హులా కాదా అని మాత్రమే చూశాము.కానీ కాంగ్రెస్ మాత్రం అలా కాదు. ఇప్పటికైన కండ్లు తెరిచి అసలైన లబ్ధిదారులకు అండగా ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.లేదంటే జిల్లాలోని లబ్ధిదారులందరితో కల్సి ధర్నాలు,రాస్తోరోకోలతో నిరసన తెలిపి లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం

## ఆలయ నిర్మాణానికి 5 లక్షల రూపాయల విరాళం
## అందించిన..... ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



రామచంద్రాపురం, (శుభోదయం న్యూస్): పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అనునిత్యం తన దైవభక్తిని చాటుకుంటున్నారు. నియోజకవర్గంలో ఎక్కడ నూతన దేవాలయం నిర్మాణం జరిగిన విరాళాలు అందిస్తూ ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు. తాజాగా పటాన్చెరు



నియోజకవర్గం రామచంద్రపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీలో గల సీతారామ దాసంజేనేయ స్వామి దేవాలయంలో "శ్రీ భవానీ కోటి పార్థవ పంచ ముఖ లింగేశ్వర స్వామి ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. ఆలయ అభివృద్ధికి ఐదు లక్షల రూపాయల విరాళం అందించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన తోగుట పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారిని కలిసి ఆశీర్వాచనాలు తీసుకున్నారు. రాబోయే రోజుల్లోనూ ఆలయ అభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు.

## దేవాలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక శోభ...
## ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకోవాలి : నీలం మధు ముదిరాజ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): దేవాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన, ఆలయ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం నీలం మాట్లాడుతూ ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి ఆలయాన్ని నిర్మించుకోవడం సంతోషకరమన్నారు. ఆ పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించానన్నారు. ఆలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. దేవాలయాల నిర్మాణంతో భక్తిభావం అలవడడంతో పాటు మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జి రాజయ్య,కుమార్,రవీందర్, రమేష్,సురేందర్,రాజయ్య,మల్లేష్, మహేష్ , రంజిత్, మహేష్, శ్రీనివాస్, రవి,శేఖర్,నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హెూటల్ తులిప్స్ గ్రాండ్ ప్రారంభోత్సవం



కుత్బుల్లాపూర్, జూన్ 06, (శుభోదయం న్యూస్ ): సూరారం ప్రధాన రహదారి లోని మల్లారెడ్డి హాస్పిటల్ ప్రక్కన నూతనంగా ఏర్పాటుచేసిన హెూటల్ ఫిలిప్స్ గ్రాండ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్, మేడ్చల్ శాసనసభ్యులు సభ్యులు మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై హెూటల్ తులిప్స్ గ్రాండ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తులిప్స్ గ్రాండ్ యజమాని కి శు భాకాంక్షలు తెలిపారు.సేవారంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపారాలలో హెూటల్ రంగం ఒకటని, ఇప్పటికే అనేక శాఖలను ఏర్పాటుచేసి ప్రజలలో మంచి పేరును సంపాదించిన హెూటల్ తులిప్స్ గ్రాండ్ సూరారం శాఖ మరింత దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో తులిప్స్ గ్రాండ్ యజమాని వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హైపర్ ఆది జన్మదినోత్సవం పేదలకు అన్నదానం....



ఒంగోలు, శుభోదయం న్యూస్: ఆర్ఎస్ ఈవెంట్స్ అధినేత రామ్ సాయి నాయుడు ఆధ్వర్యంలో హైపర్ ఆది పుట్టినరోజు సందర్భంగా ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయం నందు వృద్ధులు పేదల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ పారిశ్రామిక వేత్త మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా వాసి సినీ రంగంలో ప్రముఖుడుగా రాణిస్తున్న హైపర్ ఆది పుట్టినరోజు వేడుకలు సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకొని పేదలకు




అన్నదానం నిర్వహించడం మానవత్వంతో కూడిన గొప్ప కార్యక్రమం అనితెలిపారు. మానవతా సేవా సంస్థ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ హైపర్ ఆది మంచి కమెడియన్ గా రాణిస్తూ అతని మాటలే అతని బలం మంచి నాలెడ్జి కలిగిన హైపర్ ఆది మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని మంచి ఉన్నత స్థితి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. ఒంగోలు నగరంలో అనాధలు యాచకులకు శివం నిత్యాన్నదాన వాహనం ద్వారా హైపర్ ఆది పుట్టినరోజు పరిష్కరించుకొని 300 మంది పైగా అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ సేవ కార్యక్రమంలో మండవ సుబ్బారావు. ది సేవ్ యానిమల్ ఫౌండేషన్ చైర్మన్ తాడిపర్తి దివ్య. శ్రీరాములు హైపర్ ఆది అభిమానులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారి అశోక్ బాబుకు సూర్యశ్రీ ట్రస్ట్ ఘణ సత్కారం




ఒంగోలు, శుభోదయం న్యూస్: సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు షేక్ షహనాజ్ -సర్దార్ భాష ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా ఏఆర్ ఏ ఎస్ పి ఎంఎస్ఎస్ అశోక్ బాబు నాన్ క్యాడర్ ఎస్పీగా పదోన్నతి పొందిన సందర్భంగా సూర్యశ్రీ ట్రస్ట్ కార్యాలయం నందు ట్రస్టు వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ ఆయనను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ మంచి పోలీసు అధికారిగా రాణిస్తూ సేవా కార్యక్రమాల్లో ముందుండి తన అమూల్యమైన సలహాలు ఇస్తూ సూర్య శ్రీ ట్రస్ట్ కు అండగా నిలిచిన అశోక బాబు ఎస్పీ పదోన్నతి పొందడం మా అందరికీ ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఎస్పీ అశోక్ బాబు మాట్లాడుతూ పోలీస్ అధికారిగా విలువలతో బాధ్యతగా పనిచేశానని పేదలకు నా వంతు సలహాలు సహకారం అందించాను అని భవిష్యత్తులో నేను ఎక్కడున్నా మీకు అండగా ఉంటామని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండవ సుబ్బారావు సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొల్లా మధు ప్రకాశం జిల్లా కరాటే



అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నల్లూరి మోహన్ రావు అసిస్ట్ డిప్యూటీ డైరెక్టర్ వడ్డేంపూడి సుజాత రావు సేవ్ ది యానిమల్ ఫౌండేషన్ నిర్వాహకులు కోసూరి శ్రీదేవి తాటిపర్తి దివ్య. చౌదరి.జనసేన శ్రీనివాసరావుతో పాటు ట్రస్టులోని దివ్యాంగులు పాల్గొన్నారు.

## యూనియన్లకు అతీతంగా
## వర్కింగ్ జర్నలిస్టులకు ప్రతిఫలాలు అందిస్తాం




నంద్యాల రిపోర్టర్/మోహన్ (శుభోదయం న్యూస్ ): శుక్రవారం ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయాన్ని ఐరా రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో మంత్రి ప్రారంభించారు.అదేవిధంగా ఐరా రాష్ట్ర అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ సమక్షంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలపై మంత్రికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా న్యాయ,మైనార్టీ శాఖ మాత్యులు ఎన్.ఎమ్.డీ ఫరూఖ్ మాట్లాడుతూ ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ సభ్యులు జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలిని,జర్నలిస్టుల పిల్లలకు అన్ని కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్యకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని,వర్కింగ్ జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా మరియు ఆరోగ్య భీమాకు సంబంధించిన చెల్లింపులు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, 50 సంవత్సరాలు పైబడిన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని,జర్నలిస్టులకు ఎలాంటి షరతులు లేకుండా ఇంటి స్థలాలను మంజూరు చేసి,ప్రభుత్వమే గృహాలను నిర్మించి ఇవ్వాలని, చిన్న,పెద్ద తేడా లేకుండా అన్ని పత్రికలకు ప్రభుత్వానికి చెందిన యాడ్స్ ఇచ్చి ప్రోత్సహించాలని,గత ప్రభుత్వం పత్రికలు,టివి ఛానల్ (మీడియా)పై విధించిన చట్టాలను ఎత్తివేసి,మీడియాకు స్వేచ్ఛను ఇవ్వాలని,అలాగే జిల్లాలో మీడియాకు ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం మంజూరు చేసి,నిర్మించి ఇవ్వాలని కోరడం జరిగింది.వీటన్నిటిని తప్పకుండా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని,నా వంతుగా మీరు కోరినట్లు ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. జర్నలిస్టులు న్యాయమైన హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి ఫరూఖ్ చేతుల మీదుగా 25 మంది సీనియర్ పాత్రికేయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించి వారి అనుభవాలను ఐరా సభ్యులతో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి జాషువ,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుబ్బారాయుడు,జయ ప్రకాశ్ గౌరవ సలహాదారులు దేవేందర్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ బాబు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ బాబు,జిల్లా అధ్యక్షులు లెజెండ్ శీను,జిల్లా ప్రధాన కార్యదర్శి రంగా రావు, సన్మాన గ్రహీతలు,సీనియర్ పాత్రికేయులు కంభం సతీశ్ కుమార్,కిషోర్,షరీఫ్,రమణ రెడ్డి,పసుపులేటి జనార్దన్,జాకీర్ హుస్సేన్,నాగ ప్రసాద్,గంగాధర్ రెడ్డి,వెలుగొండారెడ్డి,నాగవర్ధన్ రెడ్డి,చల్లా మధు,ప్రదీప్,మహేష్ బాబు,రాజేష్,విజయానంద్,చింతల పల్లె వాసు, తదితరులు మరియు టీడీపీ నాయకులు మండ్ల గుర్రప్ప,న్యాయవాది బాల స్వామి,జనసేన నాయకులు పిడతల సుధాకర్,సందీప్ పాల్గొన్నారు.

## జనసేన బలోపేతం చేయటమే మా బీసీల ధ్యేయం : నరసింహ



బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) : రాష్ట్రంలో బీసీల సపోర్టుతోనే ఏ పార్టీ అయినా మనుగడ అని జనసేన పార్టీ బీసీ రాష్ట్ర నాయకులు నరసింహ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏ పార్టీ అయినా గాని బీసీలను నమ్ముకున్నవారు ఎవరు చెడిపోరని దానికి ఉదాహరణ కూటమి ప్రభుత్వం ఘనవిజయం, ప్రతి ఒక్కరూ చూసి ఉంటారని అదేవిధంగా జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బీసీలను గుర్తించి ప్రముఖ నామినేట్ పోస్టు ఇస్తారని, పవన్ కళ్యాణ్ పట్టుదల రాష్ట్ర యువత నేడు ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు, అనంతరం బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ కి స్వీట్లు తినిపించారు, పార్టీ కృషికి మీరు తోడ్పడాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## వైభవంగ కోదండరామ స్వామి కళ్యాణ మహెూత్సవం

సిద్దవటం, మండల విలేకరి – జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): సిద్దవటంలోని దిగువపేటలో ప్రధాన రహదారి పక్కన ఉన్న పురాతన( సత్రం) కోదండరామస్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణ మహెూత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. కోదండరామస్వామి ఆలయానికి రూ.7 లక్షలతో స్థానికులు స్వచ్ఛందంగా మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విశ్రాంతిపీఆర్ ఏఈ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన కోవెలకు తాను రూ.3 లక్షలు, గ్రామస్థులు రూ.4 లక్షలు అందించారని, వీటితో%శ్రీ% మరమ్మతులు చేపట్టి అభివృద్ధి చేశామన్నారు. బుధవారం విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు నుండి ప్రారంభమయ్యాయన్నారు. ఆలయ పునః నిర్మాణానికి కృషి చేసిన విశ్రాంతిపీఆర్ ఏఈ సుబ్రహ్మణ్యం, అక్కి శెట్టి, రత్నం లను క్రీ. శే. మాజీ సర్పంచ్ శాద సుబ్బరాయుడు కుమారులు శాదా సురేష్ బాబు, మహేష్ బాబు లు వారిని, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ బండారు రాజగోపాలయ్య దంపతులు, కొలిశెట్టి కృష్ణ కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ పరిధిలో చెరువులు
## అభివృద్ధి సమావేశంలో ఎమ్మెల్యే శ్రీగణేష్...



**తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), జూన్ 6: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కంటోన్మెంట్ నియోజకవర్గంలోని రామన్నకుంట చెరువు మరియు తిరుమలగిరి చెరువుల అభివృద్ధికి సంబంధించి కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో బోర్డు అధికారులతో మరియు హెచ్ఎండిఏ అధికారులతో ఎమ్మెల్యే శ్రీగణేష్ సమన్వయ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని రామన్నకుంట మరియు తిరుమల గిరి చెరువును అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని హెచ్ఎండిఏ అధికారులు ఇప్పటికే చెరువులను పరిశీలించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ చెరువుల అభివృద్ధి కోసం ప్రాజెక్ట్ రిపోర్ట్ లు కూడా సిద్ధం అయ్యాయని టెండర్లు కూడా పిలవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని కాని అందుకోసం బోర్డు నుంచి ఎన్వోసి కావల్సిన నేపథ్యంలో ఈ రోజు హెచ్ఎండిఏ ఛీఫ్ ఇంజనీర్ రవీంద్ , ఈఈ హరికృష్ణ మరియు ఎమ్మెల్యేశ్రీగణేష్ కంటోన్మెంట్బోర్డుసిఇవో తోసమావేశమయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కంటోన్మెంట్ నియోజకవర్గం మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ నిధులు కేటియిస్తూ, అధికారులకు ఆదేశాలిస్తూ అభివృద్ధికి సహకరిస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే ఆయనకు కృతజ్ఞతలు తెలియచేశారు.**

# సుజాత పార్థివ దేహానికి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం-ఘన నివాళులు



నంద్యాల రిపోర్టర్/మోహన్ (శుభోదయం న్యూస్ ): నంద్యాల మండలంలోని గుంతనాల గ్రామానికి చెందిన బోప్ప నాగేంద్ర గౌడ్ కుమార్తె సుజాత గోస్పాడు మండలం తెల్లపూరి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సుజాత గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై నంద్యాలలో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ కు గురయ్యారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు నాగేంద్ర గౌడ్, శేషమ్మ, సోదరి, సోదరుడు విజయలక్ష్మి, నాగ సునీల్, రవి తదితరులు సుజాత కోరిక మేరకు అవయవ దానం చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తూ నంద్యాల రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరిని సంప్రదించగా మెరుగైన సౌకర్యాల కోసం కర్నూలుకు పంపించారు. శుక్రవారం ఉదయం కర్నూలు రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ కేజీ గోవింద్ రెడ్డి సహకారంతో, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ జీవన్ దాన్ ట్రస్ట్ వారి సూచన మేరకు కిమ్స్ హాస్పిటల్ లో సుజాత దేహం నుండి రెండు కళ్ళు, రెండు కిడ్నీలు, గుండె, రెండు ఊపిరితిత్తులు సేకరించి అవసరమైన ఆరు మంది జీవితాలలో వెలుగులు నింపారు. పార్థివ దేహము కర్నూలు నుండి నంద్యాల బొమ్మలసత్రము చేరుకున్న వెంటనే పూలవర్షం కురిపించారు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు ప్రజా ప్రతినిధులు పలు సంఘాల నాయకులు నివాళులర్పించారు. పోలీస్ వాహనాలతో, ప్రోటోకాల్ వాహనాలతో స్వగ్రామము గుంతనాలకు పార్థివదేహాన్ని చేర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శివారెడ్డి, ఆర్డిఓ విశ్వనాథ్, జిల్లా డిఎస్పి మంద జావలి ఐపీఎస్, మంత్రి ఫరూక్ కుమారుడు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల అర్బన్, రూరల్ తాసిల్దారులు ప్రియదర్శిని, శ్రీనివాసులు, మూడో పట్టణ సీఐ కంబగిరి రాముడు, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఉస్మాన్ భాష, రెడ్ క్రాస్ సీనియర్ నాయకులు నాగేశ్వరెడ్డి, మండల నాయకులు సోహెల్, మాస్టర్ స్కూల్ కరస్పాండెంట్ హలీమా, స్కూల్ సిబ్బంది విద్యార్థులు మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# రాంపల్లి సర్పంచ్ మణింద్ర తండ్రి రామాంజనేయులు ఆకస్మికంగా మృతి...

### కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండలం పరిధిలోనే రాంపల్లి సర్పంచ్ మనేంద్ర తండ్రి రామాంజనేయులు(58) గురువారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందడంతో శుక్రవారం రాంపల్లి గ్రామంలో అంత్యక్రియలు జరిగాయి. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ, కేడిసిసి బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ రామచంద్ర రెడ్డి లు సర్పంచ్ మనేంద్ర ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి రామాంజనేయులు మృతి సంతాపం తెలియజేశారు. అలాగే వైఎస్ఆర్సిపి నాయకులు రాంపల్లి భాస్కర్ రెడ్డి, హెూసూర్ చంద్రశేఖర్ రెడ్డి, పత్తికొండ ఎంపీపీ దాస్, నాగభూషణ్ రెడ్డి, తుగ్గలి మోహన్ రెడ్డి, రాతన ఉమామహేశ్వర్ రెడ్డి, శభాష్పురం హనుమంతు, గోపాల్ రెడ్డి, బసిరెడ్డి, సుధాకర్ రెడ్డి, గిరిగేట్ల విష్ణువర్ధన్ రెడ్డి, చక్రవర్తి, ఈశ్వర్ రెడ్డి, శభాష్పురం సర్పంచ్ గుటుపల్లి రవి, తదితరులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కూడా సర్పంచ్ మనేంద్ర ను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మా ,కేడీసీసీ బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డిలు మాట్లాడుతూ రామాంజనేయులు మృతి తీవ్ర దిగ్భ్రాంతి గురిచేసిందన్నారు. వారి కుటుంబానికి తాము, వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

# బదిలీపై వెళ్లిన తహసిల్దార్ రమాదేవి కు ఘనంగా వీడ్కోలు..



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): తుగ్గలి మండలం తహసిల్దార్ రమాదేవి ను మంత్రాలయం మండలం తహసిల్దార్ గా ఉన్నతాధికారులు నియమించడంతో శుక్రవారం సాయంత్రం తహసిల్దార్ కార్యాలయంలో ఆమెకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రెవెన్యూ ఉద్యోగులు, వీఆర్వోలు మాట్లాడుతూ తహసిల్దార్ రమాదేవి చక్కగా విధులు నిర్వహించి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకొచ్చారని తెలిపారు. అలాగే ప్రజల సమస్యలు ను ఎప్పుడు కప్పుడు పరిష్కరిస్తూ ప్రజల మన్నులు పొందారని తెలిపారు. అనంతరం బదిలీపై వెళ్తున్న తహసిల్దార్ రమాదేవి మాట్లాడుతూ తాను దాదాపు పది నెలలు తుగ్గలి మండలంలో విధులు నిర్వహించానని, ఇక్కడ ప్రజలు ఎంతో మంచివారని ఆమె తెలిపారు. అలాగే తమ సిబ్బంది కూడా తమకు సహకారం చక్కగా అందించారని, ఇలాంటి ప్రాంతం వదిలి వెళ్లడం బాధాకరమని, అయినప్పటికీ తాము ప్రభుత్వ ఉద్యోగులు కాబట్టి అధికారులు ఎక్కడికి బదిలీ చేసిన అక్కడికి వెళ్లి ప్రభుత్వ ఆశయాలు నెరవేరుస్తూ, ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం తమపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు, సీనియర్ అసిస్టెంట్ రాముడు, మండల సర్వేయర్ సుధాకర్, వీఆర్వోలు సి. నాగేంద్ర, నవీన్ పటేల్ రెడ్డి, నాగలక్ష్మి, కాశి రంగనాథ్, స్వరూప, రంగన్న, రాజేశ్వరి, నయూమి, నాగేంద్ర, కృష్ణారెడ్డి, లక్ష్మి, తిమ్మయ్య, గోపాల్ ,రాజేశ్వరి, రహిమాన్, రంగప్ప, సచివాలయ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# తుగ్గలి తహసిల్దార్ గా ఎస్. రవి...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): తుగ్గలి మండలం తహసిల్దార్ గా ఎస్. రవి ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. తుగ్గలి లో తహసిల్దార్ గా పనిచేస్తున్న రమాదేవి ను మంత్రాలయం మండలం తహసిల్దార్ గా ప్రభుత్వం నియమించారు. దీంతో మంత్రాలయం తహసిల్దార్ గా పనిచేస్తున్న ఎస్. రవి ను తుగ్గలి మండలం తహసిల్దార్ గా నియమించారు. తహసిల్దార్ ఎస్. రవి గత సార్వత్రిక ఎన్నికల ముందు తుగ్గలి మండల తహసిల్దార్ గా పనిచేశారు.

# వ్యాధి నిరోధక టీకాల తో తల్లి బిడ్డ సురక్షితం డిస్టిక్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ .యుగంధర్



గుంతకల్, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్):వ్యాధి నిరోధక టీకాలతో తల్లి బిడ్డ లు సురక్షితంగా ఉంటారని డిస్టిక్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ అధికారి డాక్టర్ యుగంధర్ పేర్కొన్నారు. శుక్రవారం గుంతకల్ పట్టణంలోనే అంబేద్కర్ నగర్ ప్రాథమిక అర్బన్ కేంద్రం ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు, అందుతున్న వైద్య సేవలపై ఆయన ఆరా తీశారు. అలాగే వారికి ఏ ఏ సమయంలో ఏ ఏ వ్యాధి నిరోధక టీకాలు ఎలా వేశారు అనే విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన వ్యాధి నిరోధక టీకాలను ఎలా వేస్తున్నారు, ఎలా వేయాలి అనే విషయాలను సిబ్బందికి తెలిపారు. క్రమ పద్ధతిలో గర్భవతులకు, బాలింతలకు, చిన్నారులకు తప్పనిసరిగా వ్యాధినిరోధక టీకాలు వేయాలని తెలిపారు. అలాగే వ్యాధి నిరోధక టీకాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. అంతేకాక ఎప్పటికప్పుడు ఆన్లైన్ వర్క్ పూర్తి చేయాలని సిబ్బందికి తెలిపారు. ఆర్ సి హెచ్ రిపోర్టు, ఇమినైజేషన్ రిపోర్టు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ వైద్యాధికారిని డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత, అంబేద్కర్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ రఘునందన్, హెల్త్ ఎడ్యుకేటర్ వేణు, సూపర్వైజర్ గ్రేస్ పద్మలత, సచివాలయ వార్డు హెల్త్ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ లు కేవలం ప్రధమ చికిత్స మాత్రమే చేయండి... ఆర్ డి ఓ శ్రీనివాస్...



గుంతకల్, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్):గ్రామీణ ప్రాంతాలలో ఉండే ఆర్ఎంపీలు పీఎంపీలు కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీనివాస్ పేర్కొన్నారు శుక్రవారం పట్టణంలోనే ఆర్డిఓ కార్యాలయంలో ఆర్ఎంపి లు, పి.ఎం.పి లకు లింగ వివక్షతపై అవగాహన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ లింగ వివక్షతను విడనాడాలని క్షేత్రస్థాయిలో ఆర్ఎంపీలో పీఎంపీలు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి పరిస్థితుల్లోనూ గర్భవతులను పరీక్షించరాదని, వారికి స్కానింగ్ సెంటర్లకు రెఫెరల్ చేరాదని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాలు లోపు పిల్లలును ఎటువంటి పరిస్థితుల్లో పరీక్షలు గాని, చికిత్స గాని నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ సురక్షితమైన నీరు తాగాలని, ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ చిన్న మొత్తంలోనైనా కట్టుకోవాలని, ఏదైనా కుటుంబ పెద్ద కు అనివార్య కారణాలవల్ల ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబం లబ్ది పొందుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనా దారులు డ్రైవరు మరియు సహా ప్రయాణికులు తప్పక హెల్మెట్ ధరించాలని, అది తమ బాధ్యత అని ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ గణాంకాలు తెలుపుతూ మన అనంతపురం జిల్లా రాష్ట్రంలో అట్టడుగు స్థానంలో ఉన్నట్లు ప్రతి ఒక్కరూ వెయ్యి మంది మగ పిల్లలకు 890 మంది ఆడపిల్లలు మాత్రమే అనంతపురంలో నమోదు కాబడుతున్నదని, రాష్ట్రస్థాయిలో వెయ్యి మంది మగ పిల్లలకు 930 మంది ఆడపిల్లలు ఉండాలని అందుకు ప్రతి ఒక్కరు కూడా క్షేత్రస్థాయిలో ఆడపిల్లలు లింగ నిర్ధారణ వ్యతిరేకించాలని ఆదేశించారు. అలాగే ఆర్ఎంపి ,పిఎంపీ లు గర్భవతులు కు ఏట్టి పరిస్థితిలో లింగ నిర్ధారణ కొరకు గానీ, ఆమె ఆరోగ్య కోసం గాని ఎటువంటి పరీక్షలు మరియు స్కానింగ్ సెంటర్ కానీ రిఫర్ చేయరాదని తెలిపారు. భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లను పొట్టనిద్దాం ఎదగనిద్దాం చదువుకోనిద్దాం మరియు వారిని సమాజంలో ఉన్నత స్థానంలో ఉండే విధంగా చేయాలని తెలియజేశారు. ఆర్.ఎం.పి పి.ఎం.పి లు వారు చేయవలసినవి చేయకూడనివి సవివరంగా తెలియజేసి వీటిని అతిక్రమించినచో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. మీరు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని సూది మందులు లేదా సెలైన్లు ఎక్కించరాదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భూషణం, పిపి యూనిట్ డాక్టర్లు అరుణ, హరిత, అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్లు స్వాతి, సజీవ, రఘునందన్ మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణుగోపాల్, సూపర్వైజర్ పద్మలత పాల్గొన్నారు.

# వైవిఆర్ అంటే ఓ నమ్మకం.. వైవిఆర్ అంటే ఓ గుండె ధైర్యం...

## తగ్గని వెంకట్రామిరెడ్డి గ్రాఫ్



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు, జూన్ 7 (శుభోదయం న్యూస్): వైవిఆర్ అంటే ఓ నమ్మకం వైవిఆర్ అంటే ఓ ధైర్యం ఓ భరోసా ఇది వైసీపీ నాయకులు కార్యకర్తలు కున్న బలమైన నమ్మకం వైసీపీ అధికారం కోల్పోయి సంవత్సరము ఆయన నేపథ్యంలో గుంతకల్ నియోజకవర్గం వైసీపీ పార్టీ మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి రెడ్డికి ఉన్న నాయకుల కార్యకర్తల బలం అంత ఇంతా కాదని మరోసారి నిరూపించబడింది బుధవారం జరిగిన వెన్నుపోటు కార్యక్రమంలో భాగంగా వైసిపి నాయకులు కార్యకర్తలు వేలాదిమంది ఈ కార్యక్రమానికి తరలి రావడం వెంకట్రామిరెడ్డి పట్ల ఉన్న అభిమానం ఆప్యాయతల కు నిదర్శనంగా చెప్పవచ్చు ఐదు సంవత్సరాలు ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నాయకులను కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకున్నారు నాయకుల కుటుంబాలకు కార్యకర్తల కుటుంబాలకు ఈ చిన్న ఆపద వచ్చిన క్షణంలో తాను ఆర్థికంగా వారిని ఆదుకున్న సంఘటన కోకొల్లలు ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నాయకులు కార్యకర్తలు తమ ఇంటి పెద్ద కొడుకుగా ఆయనను భావించారు అంతగా ఆయనంటే వారికి భరోసా ఏ చిన్న సంఘటన జరిగిన తనవారికి ఈ చిన్న సంఘటన జరిగిన తల్లా ఢిల్లీ పోయేవాడు అంతగా కార్యకర్తల నాయకుల ను ఆదరించాడు వారు కూడా ఆయన వెంటే బలంగా నమ్మి తిరిగేవారు ఆయన ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అందరికీ సమపాలలో న్యాయం చేశాడు మొన్న జరిగిన వెన్నుపోటు కార్యక్రమానికి తరలివచ్చిన నాయకుల కార్యకర్తల జన సందోహం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యం గురిచేసింది అధికారం కోల్పోయే సంవత్సరమైనా ఇప్పటికీ వై వెంకట్రాంరెడ్డి అంటే ప్రాణమిచ్చే నాయకులు కార్యకర్తలు ఉండడం చూసి పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు ఏమిటి ఈ జనసందోహం వేలాదిమంది నాయకులు కార్యకర్తలు పండుగల ఆయన వెంట నడిచారు అంటే ఆయన ఈ ఐదు సంవత్సరాలు వారికి చేసిన మేలు అంతా ఇంతా కాదు అందుకే వైవిఆర్ అంటే మా ప్రాణం వైవిఆర్ అంటే మా ధైర్యం వై వి ఆర్ అంటే మా ఇంటి మనిషి అనుకోవడంలో అతిశక్తి కాదేమో.

# సిపిఐ పార్టీకి చంద్ర రాజేశ్వరరావు సేవలు మరపురానివి



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు, జూన్ 7 (శుభోదయం న్యూస్): సిపిఐ పార్టీకి చంద్ర రాజేశ్వరరావు సేవలు మరపురానివన్ని సిపిఐ నాయకులు కొనియాడారు శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో రాజేశ్వరరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ బలమైన కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించి, వివిధ రాష్ట్రాల్లో విస్తృతంగా పర్యటించి పార్టీని విస్తరింపజేసి ప్రజాపోరాటాలకు నాయకత్వం వహించి- జాతీయ రాజకీయ రంగంలో, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో సోషలిస్టు ప్రపంచంలో అరుదైన గౌరవాన్ని సంపాదించుకున్న నాయకుడు చంద్ర రాజేశ్వరరావు. భారత విప్లవోద్యమ చరిత్రలో ఆయనది ప్రత్యేకమైన స్థానం. బందరులోని హిందూ హైస్కూలులో విద్యార్థి దశలోనే చంద్ర రాజేశ్వరరావు స్వాతంత్ర్యోద్యమంపట్ల ఆకర్షితులయ్యారు. చిన్నాపురంలో జరిగే ఉప్పు సత్యాగ్రహం కోసం బందరు ఫ్రెంచిపేట సత్యాగ్రహ శిబిరంలో వలంటీర్‌గా చేరారు. అప్పట్లో బందరులో అసాంఘిక శక్తుల ఆగడాలకు అంతూపొంతూ ఉండేది కాదు. హిందూ కళాశాలపైనా అడపాదడపా దాడులు జరిగేవి. ఓ సందర్భంలో బందరులో పేరుమోసిన రౌడీలను రాజేశ్వరరావు చితక్కొట్టిన ఘటన పట్టణంలో సంచలనం సృష్టించింది. ఉన్నత విద్యకోసం బెనారస్ విశ్వవిద్యాలయానికి వెళ్ళిన చంద్ర రాజేశ్వరరావు జీవితం అక్కడ కీలక మలుపు తిరిగింది. 1931లో యంగ్ కమ్యూనిస్టు లీగ్‌లో చేరి 'సోషలిస్టు స్టడీ సర్కిల్'లో కారల్ మార్క్స్ రచించిన 'క్యాపిటల్' సహా అనేక గ్రంథాలను కూలంకషంగా అధ్యయనం చేశారు. ఆయన 1934లో భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం స్వీకరించారు. జాతీయ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ బెనారస్‌లో సమావేశమైన సందర్భంగా తీర్మానంలో సోషలిస్టు భావాలను పొందుపరచాల్సిన అవసరం గురించి చర్చించేందుకు గాంధీజీతో నరేంద్రదేవ్, సంపూర్ణానంద్ (వర్కింగ్ కమిటీ సభ్యులు) ప్రత్యేక ఇంటర్వ్యూ కోరగా ఆయన అనుమతించారు. వారితోపాటు విద్యార్థులు చంద్ర రాజేశ్వరరావు, విఠల్‌చౌదరి, చంద్రగుప్త చౌదరి సైతం ఆ ప్రత్యేక సమావేశంలో పాల్గొని గాంధీజీ అభిప్రాయాలను అర్థం చేసుకొనేందుకు ప్రయత్నించారు. సుమారు 45నిమిషాలపాటు గాంధీజీతో సాగిన ఆ సంభాషణ- దేశ సర్వతోముఖాభివృద్ధికి సామ్యవాదమే ఏకైక మార్గమన్న అభిప్రాయాన్ని రాజేశ్వరరావులో దృఢపరచింది. అప్పటికే కమ్యూనిస్టు నాయకులుగా సుప్రసిద్ధులై మీరట్ జైలునుంచి విడుదలైన డాంగే, జోషి, భరద్వాజ, జోగ్లేకర్, అజయ్‌కుమార్ ఘోష్‌లతో సాన్నిహిత్యం ఏర్పడటంతో పార్టీ కార్యకలాపాల్లో రాజేశ్వరరావు చురుకుగా పాల్గొనేవారు. బెనారస్, కాన్పూర్ తదితర ప్రాంతాల్లో కార్మికులతో కలిసి పనిచేశారు. అంటరానితనానికి వ్యతిరేకంగా దళితులతో సహపంక్తి భోజనాలూ నిర్వహించేవారు. బెనారస్ విశ్వవిద్యాలయంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శాఖ ఉండేది. అక్కడ గోల్వాల్కర్ ఉపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వర్తించేవారు. నగరంలోనూ ఆర్ఎస్ఎస్ కవాతులు తరచూ జరిగేవి. విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న 'టెరిటోరియల్ ఫోర్సు'లో రాజేశ్వరరావు సభ్యులుగా చేరి డ్రిల్లు, లాఠీ, వ్యాయామం వంటి శిక్షణ తరగతుల్లో పోరాట మెళకువలను ఒంటపట్టించుకున్నారు. ఆర్ఎస్ఎస్ సభ్యులతో అప్పుడప్పుడూ ఘర్షణలు జరుగుతూ ఉండేవి. ఓ సందర్భంలో రాజేశ్వరరావు గోల్వాల్కర్‌తోనూ నేరుగా తలపడ్డారు!విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రాజేశ్వరరావు 'మెడిసిన్'లో చేరారు. అక్కడ విద్యార్థి సమాఖ్య నిర్మాణానికి పూనుకొన్నారు. షిప్‌యార్డ్, పోర్టు వర్కర్స్ సంఘ నిర్మాణాన్నీ చేపట్టారు. విశాఖ నగరంలో అరాచక మూకలనూ ఎదిరించి నిలిచారు. విద్యార్థులు, కార్మికులకోసం మార్క్సిస్టు అధ్యయన తరగతులు నిర్వహించారు. లోతైన సైద్ధాంతిక అవగాహనతోపాటు ఆచరణబద్ధత రాజేశ్వరరావు విలక్షణత. సామ్యవాద విప్లవ సాధనం కమ్యూనిస్టు పార్టీ కాబట్టి- విప్లవ సంస్థను నిర్మించేందుకు ఆయన పూనుకొన్నారు. విశాఖ రాక సందర్భంగా నిరసన ప్రదర్శన నిర్వహించిన రాజేశ్వరరావును విశ్వవిద్యాలయంనుంచి తొలగించారు. కృష్ణాజిల్లాలో స్వస్థలానికి 1937లో తిరిగివచ్చిన రాజేశ్వరరావు- యువజన సంఘాల నిర్మాణానికి పూనుకొన్నారు. అక్కడ ఆయన కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ, కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ విస్తరణకు సారథ్యం వహించారు. 1939లో ఆయన మునగల పరగణాలో పర్యటించారు. ఆ సందర్భంగా అక్కడ జరుగుతున్న జమీందారి దోపిడి, వెట్టితోపాటు రైతుల బాధలూ ఆయనను తీవ్రంగా కదిలించాయి. ఆయా వర్గాల సమస్యలను పూసగుచ్చుతూ ఆయన ఆంధ్ర పార్టీ కమిటీకి నివేదిక సమర్పించిబీ అనంతరం రైతు పోరాటాలకు కార్యక్రమాన్ని రూపొందించారు. స్వగ్రామం మంగళాపురంలో ముత్రాసులు ఎప్పటినుంచో సాగు చేసుకుంటున్న వందల ఎకరాల భూములను, పంటను కైంకర్యం చేసుకొనేందుకు

# ఏపీడి, ఎంపీడీవో ఉపాధి పనులు పరిశీలన



లింగసముద్రం, మండలం రిపోర్టర్ - కే సురేష్ (శుభోదయం న్యూస్): లింగసముద్రం మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పనులను ఏపీడి బాబురావు ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు తో కలిసి పరిశీలించారు.శుక్రవారం మండలంలోని పెద్దపవని లింగసముద్రం గ్రామాల్లో నాలుగు చోట్ల జరుగుతున్న పనులను పరిశీలించి ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏపీడీ బాబురావు మాట్లాడుతూ ఉదయాన్నే పనికి వచ్చి త్వరగా పని చేసుకొని వెళ్లే విధంగా కూలీలు రావాలని చెప్పారు. ఎండలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి అందుకు తగ్గట్టుగా సమయానికి పనులకు రావాలని తెలియజేశారు. ఫారం పాండ్స్, పశువుల తొట్లు ప్లాంటేషన్ వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో దయాసాగర్,టి ఏ లు,ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

# ఎన్ఎంఎంఎస్ కిఎంపికైన విద్యార్థులు గ్లోరీ అక్షయ ఐజాక్







లింగసముద్రం, మండలం రిపోర్టర్ - కే సురేష్ (శుభోదయం న్యూస్ ): లింగసముద్రం కె ఆర్ జెడ్ పి హెచ్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులు జాతీయస్థాయిలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల ప్రతిభ పాటవాలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం అందించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్లకు 2024-25 సంవత్సరానికి మండల కేంద్రమైన లింగసముద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు యేసుపోగు గ్లోరీ,కె.సి.అక్షయ, దాసరి ఐజాక్ ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు తెలియజేశారు.వారికి ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాల పాటు కేంద్రం అందిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని ప్రధానోపాధ్యాయులు, పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ,పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# దళిత మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి : ఐద్వా



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు, జూన్ 7 (శుభోదయం న్యూస్): సమాజంలో మైనర్ బాలికలు మహిళలపై అత్యాచారాలు పెరుగుతున్నాయని మహిళల పట్ల ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ఐద్వా నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు శుక్రవారం స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్ వద్ద పేరూరు పంచాయతీ ఏడు గుర్రాల పల్లెలో ఉంటున్న తొమ్మిదో తరగతి మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐద్వా గుంతకల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి నందు నిరసన తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఐద్వా పట్టణ అధ్యక్షురాలు బి జ్యోతి కార్యదర్శి బి రంగమ్మ మాట్లాడుతూ మన జిల్లాలో రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో మహిళలు పైన దాడులు అత్యాచారాలు పెరిగిపోతున్నాయి వీటిని నియంత్రించాల్సిన ప్రభుత్వాలు పోలీసు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్న పరిస్థితి నిన్నటి దినమున వెలుగులోకి వచ్చిన దారుణం దళిత మైనర్ బాలికపై ఆరు నెలల పాటు అత్యాచారానికి గురి అయింది అంటే ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాల సమాజం లో ఉన్నామా లేక అడవులలో ఉన్నామా అర్థం కాని పరిస్థితి ఒకే ఊరిలో ఇంత దారుణం జరుగుతున్న ప్రభుత్వం దృష్టికి పోలేదంటే పోలీస్ వ్యవస్థ ఏమి చేస్తున్నట్లు అని ప్రశ్నించారు ఆ బాలిక కుటుంబంలో తండ్రి చనిపోయాడు తల్లి మతిస్థిందులేని పరిస్థితిలో ఉన్న ఆ అమ్మాయి హై స్కూల్ కి వెళ్లి చదువుకుంటుందంటే ఆ అమ్మాయికి చదువు పట్ల ఎంత శ్రద్ధ ఉందనేది మనకు అర్థం అవుతుంది అందులోనూ దళితురాలు ఆ గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు ఆ కుటుంబాన్ని చేరదీసి మానవత్వం చాటుకోవాల్సిన పరిస్థితి ఉంది ఇప్పటికైనా ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వము ఈ అత్యాచారానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి అమ్మాయిలకు రక్షణ కల్పించాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జయమ్మ, షాకిర, సరస్వతి, ఆదిలక్ష్మి, చిన్న లక్ష్మి, ప్రభావతి, సాయి, రామలక్ష్మి, హుస్సేన్ బి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రామ్మోహన్ బక్రీద్ పండుగ వేళ ముస్లిం మహిళలకు చీరలు నిత్యవసర సరుకులు పంపిణీ






గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు, జూన్ 7 (శుభోదయం న్యూస్): మైత్రి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ రామ్మోహన్ గత పది సంవత్సరాలు కర్నూలు జిల్లా పత్తికొండ పట్టణంలో బక్రీద్ పండుగ శుభ సందర్భంగా ముస్లిం మహిళలకు చీరలు నిత్యవసరసరుకులు పంపిణీ చేస్తున్నారు కాగా శుక్రవారం పత్తికొండ పట్టణంలో ఆయన ముస్లిం మహిళలకు చీరలు నిత్యవసర సరుకుల ను పంపిణీ చేశారు తమ తమ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేశామని భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని డాక్టర్ రామ్మోహన్ వెల్లడించారు.

# గుంత బావి వద్ద అధ్వానంగా మురికి నీరు ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు, జూన్ 7 (శుభోదయం న్యూస్) : గుంత బావి వద్ద అధ్వానంగా మురికి నీరు ఇళ్లల్లో ప్రవేశిస్తున్న వైనం ఆందోళన గురవుతున్న పరిసర ప్రాంతాల ప్రజలు పట్టి మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని మహిళలు ఆరోపిస్తున్న తీరు పట్టణంలోని 21 22 వార్డు కిందకు వస్తున్న గుంత బావి వద్ద ఉన్న రైల్వే ట్రాక్ కింద మురికి నీరు ధారాళంగా ప్రవహిస్తున్నది వర్షం వచ్చిందంటే ఇళ్లల్లోకి దూసుకుపోతున్న వైనం భాగ్యనగర్ ఉన్న మురికి కాలువల ద్వారా ఈ నీరు గుంత బావి కింద నుంచి వెళుతున్నది ఇక్కడ మట్టినితో గారు సరిగ్గా వేయకుండాడంతో మురికినీరు వస్తున్నది రోడ్డు కూడా



బురదమైపోయి ఉండడంతో ద్విచక్ర వాహనదారులు ఇక్కడ కింద పడిపోయిన సంఘటనలు కూడా జరిగాయి తక్షణమే మున్సిపల్ కమిషనర్ ఈ ప్రాంతాన్ని సందర్శించి తమకు న్యాయం చేయాలని పరిసర ప్రాంతాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వైయస్ షర్మిలరెడ్డి సభను జయప్రదం చేయండి బాలగురువం బాబు, దామోదరంరెడ్డి

శ్రీకాళహస్తి,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : వైయస్ షర్మిలరెడ్డి సభను జయప్రదం చేయాలని




బీసీసీ అధ్యక్షులు బాల గురవంబాబు, శ్రీకాళహస్తి సమన్వయ కర్త తలపాదామోదరం రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు జిల్లాల పర్యటనలో భాగంగా జూన్ 13 శుక్రవారం నాడు తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం శ్రీకాళహస్తి నియోజకవర్గ నందు స్థానిక ఆర్ జి ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఆంధ్ర రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి సభలో పాల్గొంటారని,ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో విచ్చేసి సభను జయప్రదం చేయవలసిందిగా కోరుకుంటున్నామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త వెంకటాచలపతి, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్, ఎంకే మని, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కరిముల్లా, రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకుతోట రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, ఆంటోనీ, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, తొట్టంబేడు మండల ఉపాధ్యక్షులు నాగరాజు, పిచ్చటూరు మండల అధ్యక్షులు తిరుమల, నాగలాపురం యువజన అధ్యక్షులు షణ్ముగం, సులూరుపేట బీసీ అధ్యక్షులు జానకి రామయ్య, చందు, బద్రి, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా శోభన్ నాయుడు పుట్టినరోజు వేడుకలు



తొట్టంబేడు, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : టీడీపీ సీనియర్ నేత, తాటిపర్తి ఎంపీటీసీ, పేదల పెన్నిధి శోభన్ బాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. అభిమానులు, టీడీపీ కార్యకర్తల నడుమ భారీ కేక్ లు కట్ శోభన్ బాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తొట్టంబేడు పాత్రికేయుల బృందం కూడా శోభన్ నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఓ ప్రయివేట్ రెస్టారెంట్ వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. పేదలకు మరిన్ని సేవలు చేయాలని కోరారు.

# ఆక్రమణలకు గురవుతున్న జడ్పీ హైస్కూల్ పాఠశాల ప్రహరీ గోడ

## పట్టించుకోని మున్సిపల్, ట్రాఫిక్ నియంత్రణ అధికారులు



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): అగ్రహారం మలుపు నుంచి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు పూర్తిగా జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ వీధి వ్యాపారస్తులకు భలే అనుకూలంగా చేరింది. గతంలో ఒకరితో మొదలై ఇప్పుడు పదుల సంఖ్యలో టమాటో పండ్ల వాహనాలు, మామిడి పండ్ల వ్యాపారస్తులు, పానీ పూరి బండ్లు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులకు ఈ పాఠశాల ప్రహరీ గోడ అనుకూలంగా చేరింది.ప్రహరీ గోడ నుండి డేరాలు కట్టుకొని, పోలీస్ ట్రాఫిక్ బోర్డులను సైతం అడ్డుగా పెట్టుకుని రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు.చిన్న పండ్ల మార్కెట్ వలె దర్శనమిస్తున్నాయి.వాహనదారులు,స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు వేసవి సెలవులు కావడంతో పెద్దగా పట్టించుకోలేదు.కానీ పాఠశాల తిరిగి పున:ప్రారంభమవుతున్న వేళ విద్యార్థులు వందల సంఖ్యలో ఈ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు హాజరవుతారు. రోడ్డుకి ఇరువైపులా అటూ ఇటూ రోడ్డు దాటుతూ ఉంటారు.ఎక్కడ విద్యార్థులకు ప్రమాదాలు సంభవిస్తాయోనని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. మున్సిపల్ అధికారులు కానీ, ట్రాఫిక్ నియంత్రణ అధికారులు కానీ ఈ రోడ్డును పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇకనైనా ఉన్న స్థాయి అధికారులు, నాయకులు ఆక్రమిత వాహనదారులను తొలగించి ట్రాఫిక్ సమస్యను నియంత్రించాలని పలువురు కోరుతున్నారు.

# లింగసముద్రం కె ఆర్ జెడ్ పి హెచ్ స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



లింగసముద్రం, మండలం రిపోర్టర్ - కే సురేష్ (శుభోదయం న్యూస్): లింగసముద్రంలోని కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994 - 99పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. శుక్రవారం ఉదయం నుండి పాఠశాల కు పూర్వ విద్యార్థులు రావడంతో పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుకున్నారు. 27 సంవత్సరాల తర్వాత తిరిగి పాఠశాలలో కలుసుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని పూర్వ విద్యార్థులు గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు సహకారంతో జరిగిన ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు పాఠశాలలో చదువుకున్న సమయంలో విద్య నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి మెమొంటోతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాధవరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు సహకారం ఎంతో అవసరమని అన్నారు. తమ దగ్గర విద్య నేర్చుకున్న విద్యార్థులు ఈరోజు వివిధ స్థాయిల్లో ఉండడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని చెప్పారు. అదేవిధంగా పూర్వ విద్యార్థులు వివరాలను పంచుకున్నారు. కార్యక్రమం అనంతరం పూర్వ విద్యార్థులు నృత్యాలు చేస్తూ సరదాగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మైలా ప్రసాద్,నాయుడు మహిధర్,బక్కముంతల ఓంకారం,గంగోలు మాధవ,కొమ్మి చిరంజీవి, మద్దెల ప్రతాప్,అంగులూరి జయసుధ, కిలారి అమరావతి,కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# నాగులవరంలో"వికసిత్ భారత్ కృషి సంకల్ప అభియాన్"



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలు మండలంలోని నాగులవరంలో శుక్రవారంవ్యవసాయశాఖ ఆధ్వర్యంలోవికసిత్ భారత్ కృషిసంకల్పఅభియాన్ కార్యక్రమం నిర్వహించడంజరిగింది.కార్యక్రమంలోఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ శాస్త్రవేత్తనాగేశ్వరరావు,కెవికెసైంటిస్ట్ లోకేష్,ఇఫ్కోజిల్లా కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణ,జిల్లావనరులకేంద్రంవ్యవసాయశాఖ అధికారిమధురిమ,బోగోలువ్యవసాయశాఖఅధికారి విజయలక్ష్మి పాల్గొని రైతులకు ఎట్టినమూనాపరీక్షలఅవసరత,పచ్చిరొట్టఎరువుల వినియోగం, విత్తనశు ద్ధికార్యక్రమాలపైఅవగాహనకలిగించారు.

# గిరిజన నైపుణ్య శిక్షణకేంద్రానికి పదిరోజుల్లో నీటిసరఫరా చేస్తాం ఆర్డబ్ల్యూఎస్ డీఈ లీలా ప్రకాష్..



(శుభోదయంన్యూస్): బిట్రగుంట: బోగోలుమండలకేంద్రంలోజాతీయరహదారికి అనుకునిఉన్నప్రభుత్వగిరిజననైపుణ్యశిక్షణకేంద్రానికిపదిరోజులలో నీళ్లుఇస్తామనిఆర్ డబ్ల్యూఎస్ డీఈ ఎం.లీలాప్రకాష్ తెలిపాడు. విశ్వనాథరావుపేట బి.ఎం.ఆర్ వాటర్ ట్యాంక్ వద్దనుండిరామాపురం మీదుగానిర్మించనున్న పైపులైనుప్రాంతాన్నిమండలతెలుగుదేశంపార్టీ కన్వీనర్ మాలేపాటినాగేశ్వరరావుతోకలిసిశుక్రవారంఆయన పరిశీలించాడు.ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ శిక్షణకేంద్రం అధికారులఅభ్యర్థనమేరకుకావలిశాసనసభ్యుడుదగుమాటి వెంకటకృష్ణారెడ్డిఆదేశాలతో పైపులైనునిర్మాణానికిఐటిడిఏప్రత్యేక నిధులతో 2లక్షలా90వేలు2లక్షల60వేలువేరువేరుగామంజూరు చేశామన్నారు.సోమవారంనుండిపనులుప్రారంభించిపదిరోజులలో శిక్షణాకేంద్రానికినీళ్లుసరఫరాచేస్తామన్నారు. పైకార్యక్రమంలో ఆయనతోపాటుఆర్డబ్ల్యూఎస్ ఏఈ రవీంద్రనాథ్,సచివాలయ ఇంజనీరింగ్ సహాయకులు తదితరులుఉన్నారు.

# అన్నేబోయినపల్లి - పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరరావు



లింగసముద్రం, మండలం రిపోర్టర్ - కే సురేష్ (శుభోదయం న్యూస్):రైతుల సంక్షేమం ద్వారా రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న నమ్మకంతో ప్రభుత్వం సమగ్ర అభివృద్ధికి శ్రీకారం చుట్టిందని, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం మండలంలోని అన్నెబోయినపల్లి పంచాయతీ పరిధిలోని వెంకంపేట బ్రాంచ్ వద్ద రూ.75 లక్షల ఓ అండ్ ఎం (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) నిధులతో రాళ్లపాడు ప్రాజెక్టు కాలువలు మరియు రహదారుల పునరుద్ధరణ పనులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు కాలువలు 0 నుండి 15 కిలోమీటర్ల దూరం వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి ముహూర్తపు కొబ్బరి కాయను కొట్టి,స్వయంగా జెసిబి తో జంగిల్ క్లియరెన్స్ చేసి పనులను ప్రారంభించారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ, రైతుల సంక్షేమం లక్ష్యంగా కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసిందన్నారు. రాళ్లపాడు ప్రాజెక్టు అభివృద్ధికి రూ.75 లక్షలతో పాటు అదనంగా రూ.30 లక్షలు కేటాయించి కాలువల మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు అందించవలసిన సాగునీరు మరియు ప్రజలకు కావలసిన త్రాగునీటి వనరుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించారని, కూటమి ప్రభుత్వం మాత్రం రైతుల సంక్షేమం కోసం నిరంతరాయంగా పనిచేస్తుందన్నారు. జీకేఎన్ నాయుడు నార్త్ కెనాల్ త్వరలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుందని సోమశిల ప్రాజెక్టు నుంచి రాళ్లపాడు ప్రాజెక్టు రావాల్సిన 1.5 టీఎంసీల నీరు ఖచ్చితంగా త్వరలోనే సరఫరా అవుతుందని రైతులకు భరోసా ఇచ్చారు.. అనంతరం ఇంత మొత్తంలో నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు కి ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు కందుకూరు నియోజకవర్గం రైతుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. అనంతరం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్థానిక ప్రజలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారికి గ్రామస్థులు మేళతాళాలతో, , బాణాసంచా కాలుస్తూ గజమాలతో గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాళ్లపాడు ప్రాజెక్టు చైర్మన్ వి. వెంకటేశ్వర్లు,గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, రాళ్లపాడు ప్రాజెక్టు డి ఈ వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు సోంపల్లి మనోహర్, ఎన్ఎంకే రెడ్డి,ఉమ్మనేని సుబ్బారావు, బుచ్చయ్య చౌదరి,అల్లం సుబ్బారావు ఏ.వెంకటేశ్వర్లు, ఎ.మాల్యాద్రి,ఏందేటి ప్రసాద్,కూటమి నాయకులు, రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి



శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : జూన్ 7న జరగనున్న బక్రీద్ పర్వదినాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని శ్రీకాళహస్తి ఒకటవ పట్టణ సి.ఐ గోపి ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శుక్రవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో బిజెపి, ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్, వీహెచ్పీ, ముస్లిం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ గోపి మాట్లాడుతూ ప్రజలందరూ కులమత బేధాలు లేకుండా పండగ జరుపుకోవాలన్నారు, హింసకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని సూచించారు.

## ఎన్.ఎం.ఎం.ఎస్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు







శ్రీకాళహస్తీ, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని ఓబులాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులు ఆర్ .జనీత్ సాయి,బి.ముని నిఖిత, డి.అనూష 2024- 25 విద్యా సంవత్సరంలో జరిగిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఎంపికయ్యారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఈ. గోపి మాట్లాడుతూ ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థి విద్యార్థులను అభినందించారు.వీరికి కేంద్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ పూర్తయ్యే వరకు విద్యార్థులకు స్కాలర్షిప్ సహాయం అందిస్తుందని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలిరెడ్డి , జడ్పిటిసి వెంకట సుబ్బారెడ్డి , ఎస్ఎంసి చైర్మన్ చెంచు కృష్ణారెడ్డి , గ్రామ పెద్దలు సుబ్రహ్మణ్యం నాయుడు , తదితరులు విద్యార్థులను అభినందించారు.

## 2025 పదవ తరగతి పునః మూల్యాంకనములో అత్యధిక మార్కులు సాధించిన బాల అకాడమీ విద్యార్థులు.




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): 2025 పదవ తరగతి ఫలితాలలో బాల అకాడమీ విద్యార్థులు100/ఉత్తీర్ణతతో అత్యధిక మార్కులతో సత్తా చాటారు. ఈ ఫలితాలలో 592/600 మార్కులతో షేక్ అఫియా మొదటి ర్యాంకు, 588/600 మార్కులతో బి.మధు నాని రెండవ ర్యాంకు, 585/600 మార్కులతో ఆరఫ్ నాలుగవ ర్యాంకు సాధించారు. కానీ పదవ తరగతి పునః మూల్యాంకనము ఫలితాలలో బి. మధు నాని నాలుగు మార్కులు సాధించి 592/600 మార్కులతో ప్రధమ ర్యాంకు సాధించాడు. అదేవిధంగా ఆరఫ్ నాలుగు మార్కులు సాధించి 589/600 మార్కులతో రెండవ ర్యాంక్ సాధించాడు. ఈ విద్యార్థులు కనబరిచిన ప్రతిభతో బాల అకాడమీలో 590 కి పైగా ఇద్దరు విద్యార్థులు మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను బాల అకాడమీ ప్రిన్సిపల్ మాధవి లత , కరస్పాండెంట్ సర్ ఎం.జీ.వి రవీంద్రనాథ్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు,విద్యార్థులతల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు

## పొట్టిపాడు టోల్గేట్ సిబ్బంది



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : దౌర్జన్యం రోడ్డు అడ్డంగా మోటార్ సైకిల్ వెళ్లే ప్రదేశంలో డబ్బాలు తొలగించండి పడిపోతున్నారంటే మీ ఇష్టంచోట చెప్పుకోమని సమాధానం కనీసం మంచినీటి సదుపాయం ఉండదు విశ్రాంతి సదుపాయం అసలు ఉండనే ఉండదు 60 మంది సిబ్బంది ఉంటే ఒక వాటర్ క్యాన్ ఏర్పాటు చేసి ఇది ప్రయాణికుల కోసం అంటున్న సిబ్బంది ప్రమాదాలు జరిగితే అత్యవసర సహాయం కోసం( క్రేను) ఉండదు ఎంతసేపు డబ్బే డబ్బు దోచుకోవటమే వీరి యొక్క ఆలోచన వీరిపై నేషనల్ హైవే రీజినల్ ఆఫీసర్ కు ఫోన్లో ఫిర్యాదు సోమవారం వచ్చి లిఖితపూర్వకంగా కంప్లైంట్ అందజేస్తాం అన్న జర్నలిస్ట్ భజన



## ఆప్కాబ్ చైర్మన్
## గన్ని వీరాంజనేయులు కు అభినందనలు తెలిపిన 'ఆళ్ళ'



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు - ఆప్కాబ్ చైర్మన్ గా ఉంగుటూరు మాజీ శాసన సభ్యులు ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు నేడు పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. అనంతరం ఈ రోజు ఉదయం గన్నవరం ఏబీ కన్వెన్షన్ లో జరిగిన అభినందన సభ లో నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్, సాగు నీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు గన్ని వీరాంజనేయులు ను శాలువ తో ఘనంగా సత్కరించి పూల బొకే అందచేయడం జరిగింది. అనంతరం ఇదే విషయమై ఈరోజు సాయంత్రం గన్నవరం నుండి ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడి 13 జిల్లాల పరిధిలో 56,000 కోట్ల టర్నోవర్ కలిగి అతి పెద్ద రైతుల సంస్థ గా ఉన్న అప్కాబ్ కు నూతన చైర్మన్ గా గన్ని వీరాంజనేయులు ను నియమించడం సహకార రంగంలో రైతులకు ఎంతో ఉపయోగం అన్నారు.

## వర్గీకరణ సాధించి పద్మశ్రీ తో గన్నవరంలో వస్తున్న మందకృష్ణ మాదిగ కు ఘన స్వాగతం పలకండి.



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : చెక్కవరం శివారు చింతకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణకు ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారని గన్నవరం నియోజకవర్గ బాధ్యులు మంద వేణు మాదిగ అన్నారు విజయవాడ రూరల్ మండలం అంబాపురం పాతపాడు మండలం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత మాదిగల చిరకాల వాంఛాఐన ఎస్సీ వర్గీకరణ సాధించి భారత ప్రభుత్వం చే పద్మశ్రీ అవార్డు అందుకొని తొలిసారి గన్నవరం అడుగుపెడుతున్న మందకృష్ణ మాదిగ కు నియోజకవర్గం నుండి మాదిగలు ప్రజాసామికవాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని కోరారు ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి కోటా కృష్ణమోహన్ మాదిగ విజయవాడ రూరల్ మండలం ఎమ్మార్పీఎస్ ఇన్చార్జిమంత కోటేశ్వరరావు మాదిగ ఎమ్మార్పీఎస్ నున్న గ్రామ తగరం ప్రధాన కార్యదర్శి తగరం కుమార్ మాదిగ ఎమ్మార్పీ సీనియర్ నాయకులు తగరం విజయకుమార్ ప్రత్తిపాటి సుందరయ్య మాదిగ మాదిగకాటూరి అశోక్ మాదిగ తగరం శ్రీను మాదిగ ప్రతిపాటి దావీదు తగరం అనీలు ముల్లంగి సోని తగరం పుష్ప నాదం పాల్గొన్నారు

## జీతాలు ఇవ్వడం లేదంటూ వైపాలెం మేజర్ పంచాయతీ కార్మికుల నిరసన




ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): ఎర్రగొండపాలెం మేజర్ పంచాయతీ కార్మికులకు 13 నెలలు నుంచి జీతాలు రాక శుక్రవారం పంచాయితీ ఆవరణంలో నిరసన సేపట్టారు మాకు జీతాలు ఇవ్వాలంటూ ఆవేదన వ్యక్తము చేశారు అరకొర జీతాలతో జీవనం సాగిస్తున్నామని పేర్కొన్నారు ఒకేసారి 13 నెలల నుంచి జీతాలు ఇవ్వకపోతే మా కుటుంబ పోషణ ఎలా జరుగుతుందని చెప్పారు శుక్రవారం ఉదయం నుంచి విధులకు హాజరుకాకుండా నిరసన తెలిపేందుకు సిద్ధంగా ఉన్నారు మేజర్ పంచాయితీ కార్యదర్శి సస్పెండ్ కావడంతో వారికి నచ్చ చెప్పేందుకు ఎవరు లేక పోవడంతో శోచనీయంగా మారింది ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ విషయంపై స్పందించి మాకు జీతాలు ఇవ్వాలంటూ పంచాయతీ కార్మికులు కోరుతున్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు
## మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఇస్లాం ధర్మశాస్త్రం ప్రకారం దురాచారాలను, బడుగు మరియు బలహీన వర్గాల అణచివేతను వ్యతిరేకించి ధర్మ సంస్థాపన కోసం మరియు పేదల ఉద్ధరణకు యుగపురుషుడు అజ్రత్ ఇబ్రహీం జీవితాంతం చేసిన త్యాగాలకు ప్రతీకగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకుంటారని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. పేదలకు దానధర్మాలు చేయాలనే గొప్ప ధ్యేయంతో ఏర్పాటుచేసిన పండుగ బక్రీద్ పండుగ అని అన్నారు.పేదలకు దానధర్మాలతో భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను కనిగిరి నియోజకవర్గం లోని ముస్లిం సోదరీ సోదరీమణులు ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మున్సిపల్ భూమిని హరితభూమిగా అభివృద్ధి చేస్తాం - హరీష్ బాబు.







ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర"( శుభోదయం న్యూస్) :- ధర్మవరం పట్టణంలోని రేగాటిపల్లి రోడ్ సమీపంలో ఉన్న రెవిన్యూ కాలనీ ప్రజలు తమ నివాస ప్రాంతానికి ఆనుకుని ఉన్న 91 సెంట్ల మున్సిపల్ భూమి ఆక్రమణకు గురవుతోంది అనే ఆందోళనతో గురువారం ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయాన్ని ఆశ్రయించి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ని కలిసి భూమిని రక్షించమని విన్నవించారు. ప్రజల విజ్ఞప్తికి వెంటనే స్పందించిన హరీష్ బాబు, పట్టణ మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తో కలిసి శుక్రవారం సంబంధిత ప్రదేశాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం, అత్యవసర భద్రతా చర్యలుగా ఫెన్సింగ్ పనులను తక్షణమే ప్రారంభించి, ఆ భూమిని ఆక్రమణల నుండి రక్షించే చర్యలు చేపట్టారు. దీనితో పాటు, ఆ భూమిని హరితభూమిగా అభివృద్ధి చేసే దిశగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ప్రజల సొమ్ము అయిన మున్సిపల్ భూములు ఎవరి స్వప్రయోజనాలకు బలి కాకూడదు. భవిష్యత్ తరాలకు హరితవాతావరణం అందించేందుకు ఈ స్థలాన్ని పరిరక్షించి, పచ్చదనంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, కుంచపు నారప్ప, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి ధర్మబోధలు సమాజానికి మార్గదర్శకం హరీష్ బాబు







ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర "(శుభోదయం న్యూస్) : ధర్మవరం రూరల్ మండలంలోని మల్లాకాలువ గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ స్థాపనకు భూమి పూజ కార్యక్రమం శుక్రవారం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వాల్మీకి సోదరుల ఆహ్వాన మేరకు ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై, పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. వాల్మీకి మహర్షి జీవితం, ధర్మబోధ, సమాజ సేవపై హరీష్ బాబు తమ ప్రసంగంలో వివరించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు గ్రామ సచివాలయాన్ని సందర్శించి అక్కడి ఉద్యోగులతో సమావేశమయ్యారు. గ్రామ ప్రజలకు సేవలందించడంలో పారదర్శకత మరియు సమయపాలన తప్పనిసరి అని సిబ్బందికి సూచించారు. ప్రజల అవసరాలకు అందుబాటులో ఉండాలని, సమస్యలు ఎదురైన వెంటనే పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని సలహా ఇచ్చారు. తదుపరి, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వేరుశెనగ విత్తనాల పంపిణీ పరిస్థితిని తెలుసుకున్నారు. విత్తనాల అందుబాటు, పంపిణీ విధానం, రైతులకు ఇవ్వాల్సిన సమాచారం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. రైతులకు విత్తనాలు సకాలంలో, సముచితంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. రైతు బాగుంటేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, పలువురు గ్రామ పెద్దలు, వాల్మీకి సోదరులు, బీజేపీ కార్యకర్తలు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోఇందిరమ్మ ఇండ్ల లొల్లి కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు

ములుగు జిల్లా వ్యాప్తంగా జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాడు విడుదల చేసిన ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో 95% కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉండటం పేదవారికి చోటు లేకపోవడం చాలా బాధాకరం అని ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మల్యాల మనోహర్ ఆరోపించారు. గత ప్రభుత్వం వాల్ల పార్టీ కార్యకర్తలకే డబుల్ బెడ్ రూమ్ఇల్లు ఇవ్వగా ఈ ప్రభుత్వం వాళ్ల కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం, ఇందిరమ్మ ఇండ్ల కమిటీలో ఉన్న వారి పేర్లు రావడం రెండు పార్టీలు చేసింది ఒకటే అని అర్థమవుతుంది కొంతమంది దగ్గర 50,000 వసూలు చేసి ఇల్లు ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కానీ పేదలను పట్టించుకునే ప్రభుత్వాలు ఇప్పటివరకు రాలేదు ఈ అగ్రవర్ణ ప్రభుత్వాలు పేదల వైపు చూడవు పేదలను పట్టించుకోవు ఈ తెలంగాణ రాష్ట్రంలో 90% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలంతా కలిసి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీలో భాగమై మనమే ఒక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని అధికారంలో రాజ్యంలో మనం ఉన్నప్పుడే మన బాధలు తీరి మన పిల్లల భవిష్యత్తు మారే అవకాశం ఉందఅన్నారు. ఈ రకంగా చూస్తుంటే పేదవారికి సొంత ఇంటి కల కలగానే మిగిలిపోతుంది మరికొన్నిచోట్ల ఇందిరమ్మ ఇళ్ల కమిటీలో ఉన్న వారి పేర్లు మరియు రేషన్ కార్డు లేని వారికి కూడా ఇల్లు మంజూరవడం అసలు ఎలా ఎంపిక చేశారు అధికారులకే తెలియాలి ఎలా సర్వే చేశారు పెసా గ్రామ సభలు ఎన్ని నిర్వహించారు ఇండ్లున్నోలకే ఇల్లులు వచ్చాయా పూరి గుడిసెలు ఉన్న వాళ్ళకి వచ్చాయా అనేది తెలుసుకోవాల్సిన బాధ్యత ఎమ్మార్వో కలెక్టర్ ఎమ్మెల్యేలకు ఉన్నది ఓట్ల కోసం మాత్రమే పేదల గడప తొక్కే రాజకీయ నాయకులకు ఈరోజు ఇల్లు లేని పేదలు శిథిలావస్థలో ఉన్న ఇల్లులు కిరాయి ఇండ్లలో నివసిస్తున్న వారు పూరి గుడిసెలు పరదాలు కట్టుకుని జీవనం సాగిస్తున్న నిరుపేదలు ఎందుకు కనిపించట్లేదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వాల్ల కార్యకర్తలకు మాత్రమే ఇల్లు ఇస్తుంది . పేదవారిని గుర్తించట్లేదు ఒంటెద్దుపోకడ పోతుందిఅసలు ఈ రాష్ట్రంలో ప్రతిపక్షం అనేది ఉందా లేదా లేక ఈ రెండు పార్టీలు ఒకటేనా అనే సంశయంలో పేద ప్రజలు పడ్డారు టిఆర్ఎస్ పార్టీ లీడర్ పేరు ఒక మండలానికి పెట్టడం రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇల్లు వచ్చిన కొంతమంది ప్రజల దగ్గర 50,000 తీసుకొని ఇల్లు ఇచ్చిన, అడిగే లీడర్ లేకపోవడం ఈ రెండు పార్టీలు ఒకటే అన్న అనుమానం ప్రజల్లో బలంగా పాతుకు పోతుంది గత పదివేలు మీ రాజ్యం ఈ పదేళ్లు మా రాజ్యం దొంగల దొంగలు ఊర్లు పంచుకున్నట్టు పేదల ముఖం చూసే నాయకుడే లేడు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రీ సర్వే నిర్వహించి అర్హులైన పేదవారిని శిథిలావస్థలో ఉన్న ఇల్లు, ఇల్లు లేకుండా కిరాయిల్లలో నివస్తున్న పేదవారిని గుర్తించి ఇల్లు ఇవ్వకుంటే మళ్ళీ టిఆర్ఎస్ కు పట్టిన గతే మీకు పడుతుందని ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మల్యాల మనోహర్ ఆరోపించారు.

## తడిక వాగు గ్రామానికి త్రాగునీటి బోరు సామాగ్రి జెకె సిటీ ఆధ్వర్యంలో వితరణ

అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరుమండలంలోని మోతుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో త్రాగునీటికై అవస్థలు పడుతున్న గిరిజన కోందులు చెందిన వారు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జే కే సి టి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ ను కలిసి త్రాగునీటి బోరు ఏర్పాటు చేయవలసిందిగా విన్నవించారు. జమాల్ ఖాన్ స్పందించి రిగ్గు వేయించడం జరిగింది. అనంతరం చేతిపంపు కావలసిన ఇనుప పైపులు గొట్టాలు హ్యాండిల్ తదితర 30 వేల రూపాయల విలువ చేసే బోర్ హ్యాండిల్ పరికరాలను శుక్రవారం తడిక వాగు గ్రామస్తులకు అందజేశారు. అడిగిన వెంటనే సాగునీటి సమస్యను పరిష్కరించి బోర్ హ్యాండిల్ ను అందజేసిన జమాల్ ఖాన్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై కెసిపి ట్రస్ట్ ఇంచార్జ్ ఎస్ కే రసూల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సాలమన్ రాజు, గ్రామ కార్యదర్శి కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇక పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇండ్లు



**హైదరాబాద్, :** తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల పట్ల ప్రత్యేక దృష్టితో పథకాలు అమలవుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు, పేదలు నివసించే ప్రాంతాల్లో జీవనోపాధికి ఆటంకం లేకుండా జీ౦3 మోడల్‌లో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం ద్వారా ఆదివాసీలకు నివాస హక్కు కల్పించడమే కాకుండా, వారు జీవించేందుకు అవసరమైన వనరులను అందుబాటులో ఉంచే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి. ఇక పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇండ్ల పథకం కార్యరూపం దాల్చనుంది. ఈ క్రమంలో గిరిజనులకు ప్రత్యేకంగా 22 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్టు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో భద్రాచలం, ఉట్నూరు, ఏటూరునాగారం, మున్ననూరు ఐటిడిఏ పరిధిలోని చెంచు, కొలం, తోటి, కొండరెడ్ల గిరిజనుల కోసం 13,266 ఇండ్లను మంజూరు చేశారు. అంతేకాక, రాష్ట్రంలోని 16 ఎస్టీ నియోజకవర్గాల్లో ఇప్పటికే 8,750 ఇండ్లు మంజూరు చేసినట్టు మంత్రి తెలిపారు. మొత్తం కలిపి ఇప్పటివరకు గిరిజనులకు 22,016 ఇండ్లు మంజూరైనట్టు వెల్లడించారు. ఇందిరమ్మ హౌసింగ్ పథకం పునఃప్రారంభం ద్వారా గిరిజనులకు పెద్దఎత్తున లబ్ధి చేకూరనుంది. ఇది వారి స్థిర నివాస కలను నెరవేర్చడమే కాక, భవిష్యత్ తరాలకు బాగోతమైన భద్రతను కల్పించనున్నది.

# ఎవరెన్ని కుట్రలు చేసినా.. కాశ్మీర్ అభివృద్ధిని ఆపలేరు..



**న్యూఢిల్లీ,:** పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత తొలిసారి కాశ్మీర్ లోయలో ప్రధాని మోడీ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చినాబ్ వంతెన ప్రారంభోత్సవం జమ్మూ కాశ్మీర్ పురోగతికి ప్రతిబింబమని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా.. కాశ్మీర్‌లో అభివృద్ధిని ఆపలేరని పేర్కొన్నారు. పహల్గాం దాడి, ఆపరేషన్ సింధూర్ గురించి ప్రస్తావిస్తూ.. ఉగ్రవాదులకు తగిన గుణపాఠం చెప్పామని పేర్కొన్నారు. పాకిస్తాన్ పర్యాటకానికి, మానవత్వానికి వ్యతిరేకం.. మన టూరిజాన్ని దెబ్బ తీసి పేదల పొట్ట గొట్టాలని ప్రయత్నిస్తుంది.. ఆదిల్ హుస్సేన్ గుర్రం మీద పర్యాటకులను తీసుకెళ్లే పోనీ వాలా.. తన కుటుంబాన్ని పోషించేందుకు కష్టపడేవాడు.. ఆ రోజు టెర్రరిస్టులతో వీరోచితంగా పోరాడాడు.. కానీ, చివరకు అతడ్ని కూడా ఉగ్రవాదులు చంపేశారని ప్రధాని మోడీ మండిపడ్డారు. ఇక, ఉగ్రవాదంపై పోరాటంలో వెనక్కి తగ్గేది లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. కాశ్మీర్‌లో పర్యాటకాన్ని ధ్వంసం చేయాలని, దేశంలో అల్లర్లు సృష్టించాలని పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేశారు.. అమాయక ప్రజలను చంపడంతోనే.. ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్‌తో మన శక్తి ఏంటో పాకిస్తాన్ కు చూపించామని వెల్లడించారు. సరిగ్గా నెల రోజుల క్రితం పాక్ లోని ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేశాం.. పురుడు దేశం నాయకత్వానికి నిద్ర లేకుండా చేశామని చెప్పుకొచ్చారు. పాకిస్తాన్ ఎన్ని కుట్రలు పన్నినా కాశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోలేదని నరేంద్ర మోడీ తెలిపారు.

# "అధైర్య పడొద్దు".. ఆత్మహత్య చేసుకున్న వైసీపీ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన జగన్



**అమరావతి,:** నిన్న ఆత్మహత్య చేసుకున్న వైఎస్సార్సీపీ నాయకుడు నారాయణరెడ్డి కుటుంబాన్ని మాజీ సీఎం వైఎస్ జగన్ ఫోన్లో పరామర్శించారు. పార్టీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఫోన్ నుంచి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. నారాయణరెడ్డి ఆత్మహత్యకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఖాజీపేట మండలం దుంపలగట్టుకు చెందిన నారాయణరెడ్డిపై అక్రమంగా గంజాయి కేసు పెట్టి జైలుకు పంపడంతో పరువు పోయిందని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. అరెస్టు సమయంలో డబ్బులు ఇవ్వకపోవడంతో పోలీసులు తీవ్రంగా హింసించారని వైఎస్ జగన్ కు కుటుంబ సభ్యులు తెలిపారు. పూలు అమ్ముకుని జీవించే నారాయణరెడ్డి మరణంతో భార్య, ఇద్దరి పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి మారింది. అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులను వైఎస్ జగన్ ఓదార్చారు. వారి కుటుంబానికి వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నారాయణరెడ్డి ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకునే వరకూ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

# ట్రంప్, మస్క్ మధ్య దోస్తాన్ ఎక్కడ చెడింది..?



**న్యూఢిల్లీ,:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గెలుపుకి ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఆర్థికంగా ఎంత సాయం చేశారో అందరికీ తెలిసింది. అయితే, గెలిచిన తర్వాత ట్రంప్ కి అత్యంత సన్నిహితుడిగా మారిన మస్క్ డోజీ ద్వారా ఖర్చులు తగ్గించేందుకు కీలకంగా పని చేశారు. కానీ, ప్రస్తుతం ట్రంప్ తీసుకొస్తున్న బిగ్ బ్యూటిఫుల్ టాక్స్ బిల్ వీరి మధ్య దోస్తాన్ కి బీటలువార్చింది. ట్యాక్స్ తగ్గింపు బిల్లును ట్రంప్ సపోర్టు ఇస్తుండగా.. మస్క్ దానిపై బాహాటంగానే వ్యతిరేకిస్తున్నారు. కాగా, టెస్లా చీఫ్ తన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తనకు ఎదురు తిరడంపై స్పందించిన అమెరికా అధినేత నేను అస్సలు పట్టించుకోనని సమాధానం ఇచ్చాడు. తాను తెస్తున్న బిల్లు ద్వారా ఖర్చులను 1.6 ట్రిలియన్ డాలర్లు తగ్గడంతో పాటు పన్ను తగ్గింపులు లభిస్తాయని వెల్లడించారు. అయితే, బిల్ పాస్ కాకుండా నిలిపివేస్తే ప్రస్తుతం ఉన్న దాని కంటే 68 శాతం అధిక ట్యాక్సులు విధిస్తానని ట్రంప్ బెదిరించారు. అయితే, మరోపక్క ఎలాన్ మస్క్ తన ఎక్స్ ఖాతాలో తాను లేకపోతే డొనాల్డ్ ట్రంప్ ఖచ్చితంగా అధ్యక్ష ఎన్నికల్లో ఓడిపోయే వారని చేసిన పోస్ట్ తీవ్ర దుమారం రేపుతోంది. మస్క్ చేసిన ఈ కామెంట్స్ తనను తీవ్ర నిరాశకు గురి చేశాయని ట్రంప్ అన్నారు. మా ఇద్దరికీ మంచి దోస్తాన్ ఉంది.. అయితే ఇకపై అది కొనసాగుతుందని తాను అనుకోవటం లేదని చెప్పుకొచ్చారు. అసలు బిల్లు తయారీలో ఏం జరుగుతుందనే విషయం అందరికంటే ఎక్కువ మస్క్ కి తెలుసని.. ఇప్పుడెందుకు ఇలా అతడు మారిపోయాడో అర్థం కావటం లేదని డొనాల్డ్ ట్రంప్ చెప్పుకొచ్చారు. కాగా, అమెరికాలో అత్యంత గోప్యంగా ఉంచబడిన ఎప్‌స్టిన్ ఫైళ్లలో డొనాల్డ్ ట్రంప్ పేరు ఉందని ఎలాన్ మస్క్ పెద్ద బాంబు పేల్చారు. నిజాలు అన్ని భవిష్యత్తులో బయటకు వస్తాయంటూ ట్వీట్ చేశాడు. అందుకే ట్రంప్ ఈ పత్రాలు బయటకు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ట్రంప్ గతంలో ఎప్‌స్టిన్‌తో తనకు గతంలో పరిచయం ఉందని ఒప్పుకున్నప్పటికీ, తన నేర కార్యకలాపాలలో తనకు ఎలాంటి ప్రమేయం లేదని చెప్పుకొచ్చాడని మస్క్ గుర్తు చేశారు.

# నోరు విప్పని ట్రంప్!



జూన్ ఒకటవ తేదీన రష్యాపై ఉక్రెయిన్ జరిపిన డ్రోన్ దాడి గురించి ఐదవ తేదీన ఇది రాసిన సమయానికి కూడా అమెరికా అధిపత డ్రోనాల్డ్ ట్రంప్ నోరు విప్పలేదు. ఇదొక ప్రపంచ వింత అనుకోవచ్చు. అయితే ట్రంపేమీ చెప్పలేదా అంటే నాలుగవ తేదీన తన సామాజిక మాధ్యమం ట్రూత్ ద్వారా స్పందించాడు. అది రేడియో లాంటిదే మనం వినటం తప్ప అడగటానికి ఉండదు. ఇంతకీ ట్రంప్ చెప్పిందేమిటి ! ఉక్రెయిన్ మీద ప్రతీకారం తీర్చుకుంటామని పుతిన్ గట్టిగా స్పష్టం చేశాడట. ఇన్ని రోజుల తరువాత ట్రంప్ వెల్లడించాల్సినంత గొప్ప రహస్యమా ఇది. దాడి జరిగిన మరుక్షణం నుంచి ప్రపంచమంతా అనుకుంటున్నదే. ఎప్పుడు, ఎలా అన్నది తెలియదు. ఈ ఉదంతం అనేక ప్రశ్నలను ముందుకు తెచ్చింది. పద్దెనిమిది నెలల పాటు పథకాన్ని రూపొందించామని జెలెన్‌స్కీ చెప్పాడు. సరే, రష్యా గ్రహించలేక పోయింది, అంతకంటే గొప్ప నిఘా తమది అని చెప్పుకొనే సిఐఏ ఎందుకు పసిగట్టలేక పోయినట్టు? దాడి గురించి ఉక్రెయిన్ మాకు ముందుగా చెప్పలేదని అధ్యక్ష భవనం చెప్పింది. అంటే జెలెన్‌స్కీ అమెరికాను నమ్మటం లేదని, ఇతర ఐరోపా దేశాలన్నీ కలసి అమెరికాను పక్కన పెట్టి ఈ దాడికి పథకం వేశాయని అనుకోవాలి. అంటే ట్రంప్‌ను పిచ్చిపుల్లయ్యను చేసినట్లే! ఉక్రెయిన్ దాడి ప్రపంచ మిలిటరీ వ్యూహాల్లో కొత్త ఎత్తుగడలకు తెరతీసిందని చెప్పవచ్చు. ఇప్పటికే పలుచోట్ల డ్రోన్‌ల దాడులు జరుగుతున్నప్పటికీ జూన్ ఒకటిన రష్యా మీద జరిగినదాడి కొత్త మలుపు తిప్పింది. రక్షణ చర్యలను సమీక్షించు కోవాల్సిన అగత్యాన్ని తెచ్చిపెట్టింది. పెద్ద క్షిపణులు, విమానాలే కాదు చిన్న చిన్నడ్రోన్లు కూడా ఎంతటి నష్టాన్ని కలిగిం చగలవో స్పష్టమైంది. ప్రత్యర్థి చిన్నవాడని నిర్లక్ష్యం చేయకూడదన్నది పెద్ద గుణపాఠం. తాడిని తన్నేవాడుంటే వాడిని తలదన్నేవాడుంటాడన్నది లోకోక్తి. రష్యాకూ అదే వర్తిస్తుంది. అలా అనుకుంటే పెరల్ హార్బర్ మీద రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ దాడిని అమెరికా పసిగట్టలేకపోయింది. ఇప్పుడు రష్యా పొందిన నష్టం కంటే అది చాలా పెద్దది. అంతెందుకు చీమచిటుక్కుమంటే పసిగట్టే అమెరికా ఎంబసీల రహస్య వర్తమానాలను జూలియన్ అసాంజే బృందం లక్షలాది ఫైళ్లను బయటపెట్టటాన్ని అమెరికా నివారించలేకపోయింది. గాజా చుట్టూ ఎత్తైన ఇనుప కంచె, దాని మీద 24 గంటలూ నిఘా కెమెరాలు, సెన్సర్లు ఉన్నప్పటికీ హమాస్ సాయుధులు దాన్ని ఒకచోట బుల్డోజర్లతో కూల్చివేసి ఇజ్రాయిల్ గడ్డ మీద ప్రవేశించి కాల్పులు జరిపి అనేక మందిని హతమార్చిన ఉదంతం ఎలా జరిగిందన్నది ఇప్పటికీ బయటిలోకానికి తెలియదు. దానికి ప్రతిగా వేలాది మందిని చంపటం, గాజాను సర్వనాశనం చేయటం తప్ప హమాస్ సాయుధులను ఇజ్రాయిల్ పట్టుకోలేకపోయింది. మనదేశం అణుపరీక్ష చేసి లోకానికి తెలియచేసేంతవరకు అమెరికా పసిగట్టలేకపోయిన సంగతి వేరే చెప్పనవసరం లేదు. బుధవారం నాడు పుతిన్‌తో గంటకు పైగా సంభాషించినట్లు, మాటలు మంచిగా నడిచినట్లు ట్రంప్ చెప్పాడు. అయితే తమ సంభాషణ తక్షణమే శాంతికి దోహదం చేసేదిగా లేదని కూడా అన్నాడు. మరి సంభాషణలో కనిపించిన మంచేమిటి ? మరోవైపున ఉక్రెయిన్ మరిన్ని ఆయుధాల తయారీ, కొనుగోలుకు అవసరమైన నిధులు ఇస్తామని ఐరోపా మిత్రదేశాలన్నీ నిర్ణయించినట్లు వార్తలు, దాని మీద ట్రంప్ ఎందుకు మాట్లాడనట్లు? రష్యా తమ నగరాలపై వైమానిక, క్షిపణి దాడులు చేస్తే తట్టుకునేందుకు అవసరమైన రక్షణ వ్యవస్థలు అంటే పేట్రియాట్ లేదా అలాంటివి కావాలని బ్రసెల్స్‌లో సమావేశమైన నాటో ప్రతినిధులను జెలెన్‌స్కీ కోరాడు. తమకు తక్షణమే 46 బిలియన్ డాలర్లు కావాలని గతంలో విన్నవించుకున్నాడు. రోజుకు మూడు వందల డ్రోన్ల చొప్పున రష్యా ప్రయోగిస్తోందని, ఈ ఏడాది చివరివరకు ప్రయోగించే నిల్వలు దాని దగ్గర ఉన్నాయని బ్రిటన్ రక్షణ మంత్రి జాన్ హీలే అన్నాడు. ఉక్రెయిన్ దాడితో రష్యా బల హీనతలు వెల్లడైనందున శాంతి చర్చల్లో దానికి బేరమాడే శక్తి తగ్గిందని ఇలా రకరకాల విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఇవన్నీ కాక్షేపానికి బాగాపనికి వస్తాయి తప్ప వాస్తవ పరిస్థితిని పెద్దగా ప్రభావితం చేసేవి కాదు. అమెరికాను పక్కన పెట్టి నిజంగా ఐరోపా దేశాలు ఉక్రెయిన్‌ను ఎగదోస్తే అది తాత్కాలికం, అమెరికాను హెచ్చరించేందుకే తప్ప దాన్ని పూర్తిగా విస్మరించే స్థితిలో ఐరోపా లేదు. ట్రంప్, ఇతర అమెరికా నేతలు మాట్లాడిన మాటలు ఐరోపా సమాఖ్య నేతలను ఇరు కున పెట్టాయి. ట్రంప్ స్పందన తర్వాతే పుతిన్ కార్యాచరణ ఉంటుందని కొందరు చెప్పారు. అప్పటి వరకు ఆగేంత అ మాయకంగా రష్యన్లు ఉండరు. మౌనం ఒక ఎత్తుగడ మాత్రమే, ఏ రూపంలో ప్రతి దాడులుంటాయో, వాటిని జెలెన్‌స్కీ అనేకంటే అతగాడి వెనుక ఉండి ఎగదోస్తున్న నాటో దేశాలు ఎలా ఎదుర్కొంటాయన్నదే ఆసక్తి కలిగించే అంశం!

# రైతులకు ఖరీఫ్ కష్టాలు



ఖరీఫ్ కలిసివచ్చి తమ కష్టాలు గట్టెక్కాలనుకుంటూ పొలంబాట పట్టిన రైతులకు ఎప్పటిలాగా బాలారిష్టాలు తప్పడం లేదు. దేశానికి అన్నంపెట్టే అన్నదాతలకు కావాల్సింది ఏ కాలంలోనైనా పెట్టుబడి లేదా రుణం. అందులో ఎరువులు, విత్తనాలు ముఖ్యం. తగినంత విద్యుత్తూ అవసరమే. కానీ రాష్ట్రంలో వ్యవసాయ శాఖ ప్రణాళిక ప్రకటించక, క్షేత్రస్థాయిలో అధికారుల సహకారం లేక రైతులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది. గత సీజన్‌లో 1.29 ఎకరాల్లో సాగవ్వగా ఈసారి 1.34 కోట్ల ఎకరాల్లో సాగుచేయాలనేది లక్ష్యం. అయితే దానికి అదనంగా మరో ఐదు లక్షలు సాగయ్యే అవకాశముందని వ్యవసాయశాఖ అంచనా. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల ప్రభావంతో వర్షాలు సుమారు ఎనిమిదిరోజుల ముందే ప్రారంభమయ్యాయి. ఇప్పటికే నారుపోస్తూ, దుక్కులు దున్నుతా రైతులు పొలాల్లో క్షణం తీరికలేకుండా గడుపుతున్నారు. ఈ సమయంలో రైతులకు పెట్టుబడి డబ్బులు అత్యవసరం. అందుకే రైతుభరోసా కోసం ఎదురుచూస్తున్నా సర్కారుస్పందించడం లేదు. ఎకరాకు రూ.7500 చొప్పున ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం, దాన్ని రూ.6వేలకు కుదించింది. ఇది కూడా గత యాసంగిలో ఇవ్వడం మరిచింది. 53.4లక్షల మంది 72 లక్షల ఎకరాలకుగాను రూ.4,366 కోట్లు మాత్రమే చెల్లించి చేతులు దులుపుకుంది. ఇంకా ఈసీజన్‌కు 70 లక్షల ఎకరాలకుగాను, రూ.7320 కోట్లు రైతు భరోసా కింద సాయం చేయాల్సి ఉంది. ఇది ఇలా ఉండగా నాణ్యత లేని విత్తనాలు మార్కెట్లల్లో అమ్ముతుండటంతో ప్రతియేటా ఐదు లక్షల నుంచి ఆరు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిం టున్నాయి. ప్రత్యేకంగా విత్తనచట్టం లేకపోవడంతో అక్రమార్కుల ఆటలు యధేచ్ఛగా సాగుతున్నాయి. నకిలీ విత్తనాలు, ఎరువుల బెడద లేకుండా పోలీసు, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తామని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించారు. కొన్నిచోట్ల పట్టుకున్నప్పటికీ ఇది మరింత వేగమవ్వాలి. ఎందుకంటే, ఇప్పటికే మహారాష్ట్ర, గుజరాత్, ఏపీ, కర్నాటక నుంచి దిగుమతి చేసుకున్నా నాసిరకం పత్తి విత్తనాలను బ్రాండెడ్ ప్యాకెట్లల్లో నింపి స్థానిక వ్యాపారుల ద్వారా రైతులకు అంటగడుతున్నారు. దీన్ని ఎంతమాత్రం ఊపేక్షించకూడదు. అలాగే అన్ని రకాల పంటల విత్తనాలు కలిపి రాష్ట్రానికి 20 లక్షల క్వింటాళ్లు అవసరమవ్వగా స్థానికంగా కొరత ఉన్నా, ప్రయివేటు కంపెనీలు మాత్రం అమెరికా, రష్యా, చైనా తదితర దేశాలకు ఎగుమతి చేస్తుండటం గమనార్హం. ఉత్తర భారతానికి సైతం జొన్న, కూరగాయల విత్తనాలు తెలంగాణ నుంచే సరఫరా అవుతున్నా ఎవరూ పట్టించు కోవడం లేదు. రాష్ట్రంలో 444 విత్తన కంపెనీలు, 467 సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నప్పటికీ వాటిపై వ్యవసాయశాఖ పర్యవేక్షణ అంతకన్నా లేదు. రాష్ట్రంలో సాగు, ఉత్పత్తులు ఏటేటా పెరుగుతున్నాయన్నది వాస్తవం. ఆ మేరకు విత్తనాల సరఫరాకు వ్యవసాయశాఖ సిద్ధమవుతున్నా రైతుల అవసరాలను నెరవేర్చలేక పోతున్నది. సన్నధాన్యానికి బోనస్ దృష్ట్యా 40 లక్షల ఎకరాల్లో సాగయ్యే పరిస్థితులున్నట్టు తెలుస్తోంది. ఇందుకు 16.70 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరమవగా 60.11 లక్షల ఎకరాల్లో సన్నాలు, 38.21 లక్షల ఎకరాల్లో దొడ్డు రకాలు కలిపి 98.32 లక్షల ఎకరాలకు విత్తనాలను వ్యవసాయ శాఖ సిద్ధం చేసినట్టుగా సమాచారం. కానీ, రైతులకు అవి ఎక్కడా అందుబాటులో లేకపోవడం విచిత్రం. వానాకాలం సీజన్‌కు రాష్ట్రానికి 9.80 లక్షల టన్నుల యూరియా సరఫరాకు కేంద్రం అంగీకరించినా ఒక్క అడుగూ ముందుకుపడలేదు. అలాగే సర్కారు బడ్జెట్ ప్రకారం 2024- 25లో 35.25 లక్షల మంది రైతులకు రూ.90,792 కోట్ల పంట రుణాలు ఇవ్వాల్సి ఉండగా, రూ.60,713 కోట్లు(66.37 శాతం) మాత్రమే ఇచ్చింది. మొత్తం 72 లక్షల మందికి కమతాలుంటే, బ్యాంకులు కేవలం 45 లక్షల మందికి మాత్రమే రుణాలు అందజేశాయి. కౌలు రైతులకు పూర్తి ఎగనామంపెట్టాయి. ఈ విధానాన్ని సమీక్షించి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం భూమి మేరకు రుణాలు మంజూరు చేయాల్సి ఉన్నా అది వాస్తవ రూపం దాల్చడం లేదు. గ్రామీణ, సెమీఅర్బన్ ప్రాంతాల్లో వ్యవసాయ కుటుంబాల సగటు నెలవారీ ఆదాయం రూ.14 వేలలోపే. అందులోనూ పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం ద్వారా వచ్చేదే ఎక్కువ. ఒకవైపు పెట్టుబడి ఖర్చులు ఏడాదికేడాది తడిసిమోపెడవుతున్నాయి. చీడపీడలు, ప్రకృతి వైపరీత్యాలు కోరలు చాస్తున్నాయి. పంటలు విరగపండినా ధరలు పాతాళానికి జారిపోతున్నాయి. రాబడి తగ్గి, రుణభారం పెరిగి రైతులెందరో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అలాంటి బడుగు రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలంటే స్వామినాథన్ సిఫారసు చేసినట్టుగా భూమి



విలువతోపాటు అన్నీ రకాల ఖర్చులనూ లెక్కించి ఆ మొత్తానికి యాభై శాతం అదనంగా కలిపి పంటలకు మద్దతు ధరలు ప్రకటించాలి. శాస్త్రీయ పంటల ప్రణాళికకు, వ్యవస్థాగత రుణ సదుపాయాలు, కోల్డ్‌స్టోరేజీలు, సకాలంలో పరిహారాల పంపిణీలో ప్రభుత్వాలు అండగా నిలిస్తేనే అన్నదాతలను ఆదుకున్నట్టు, లేదంటే ఎప్పటిలాగే రైతులు మోసపోయినట్టే!

# హద్దులెరుగని అభిమానం నిండు ప్రాణాలు బలి

## ప్రాణాంతక నిర్లక్ష్యం

హద్దులెరుగని అభిమానం, నిర్వాహకుల అంతులేని నిర్లక్ష్యం, తన బాధ్యతేమిటో పూర్తిగా మరి చిన ప్రభుత్వం... వెరసి బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో బుధవారం సాయంత్రం 11 నిండు ప్రాణాలు బలయ్యాయి. మరో 50 మంది గాయాలపాలై ఆస్పత్రుల్లో చికిత్స తీసుకుంటుండగా, అందులో అయిదుగురి స్థితి ఆందోళనకరంగా ఉన్నదంటున్నారు. దుర్మరణం పాలైన వారిలో ఎక్కువమంది టీనేజ్ వయస్కులు. ఎంతో భవిష్యత్తుగల యువత ప్రాణాలు ఇలా హఠాత్తుగా కడతేరిపోవటం వారి తల్లిదండ్రులకూ, తోబుట్టువులకూ మాత్రమే కాదు... సమాజం మొత్తానికి తీవ్ర దుఃఖం కలిగించే అంశం. ఒక కథనం ప్రకారం ఈ కార్యక్రమానికి రాయల్ చాలెంజెర్స్‌బెంగళూరు(ఆర్‌సీబీ), కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ), డీఎన్‌ఏ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థల్లో ఏ ఒక్కరూ అనుమతి తీసుకోలేదు! ఇంతకన్నా దారుణం ఉంటుందా? ఇప్పుడు సిటీ పోలీసు కమిషనర్‌నూ, డెప్యూటీ కమిషనర్‌నూ సస్పెండ్ చేశామంటున్నారు. మంచిదే. ఇతరుల మాటేమిటి? సెలబ్రిటీలు వచ్చినప్పుడూ, రాజకీయ సభలప్పుడూ, మతసంబంధ ఉత్సవాల సంద ర్భాల్లో భారీయెత్తున జనం గుమిగూడటం... తొక్కిసలాటలు, మరణాలు రివాజుగా మారాయి. కానీ ప్రభుత్వాలు, పోలీసులు నేర్చుకున్నదేమీ ఉండటం లేదని ఇవి పునరావృతం అవుతున్న తీరు చూస్తే తెలుస్తుంది. ఈ ఏడాది జనవరి మొదట్లోనే తిరుపతిలో టీటీడీ నిర్వాకం కారణంగా తొక్కి సలాటకు ఆరుగురు బలయ్యారు. ఆ నెలాఖరులో ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా వద్ద ఇలాంటి దుర్ఘటనలోనే 30 మంది చనిపోయారు. ఆ మరుసటి నెలలో న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట వల్ల 18 మంది కన్నుమూశారు. ఎన్ని ప్రాణాలు పోతే ప్రభుత్వాలు మేల్కొంటాయి? సామాజిక మాధ్యమాల ప్రభావమేమిటో అందరికీ తెలుసు. వాటిల్లో ఆ కార్యక్రమం గురించి ఆర్‌బీసీయే విస్తృత ప్రచారం చేసింది. తామున్నచోటికి అభిమాన ఆటగాళ్లు రాబోతున్నారని యువత ఉవ్విళ్లూరటం అసాధారణమేమీ కాదు. మన



దేశంలో క్రికెట్‌కు మరే క్రీడకూ లేనంత ఆకర్షణ ఉంది. విరాట్ కోహ్లీ వస్తున్నాడంటే అది మరిన్ని వందల రెట్లు పెరుగుతుంది. ఇది చాలా పకడ్బందీ ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని? నిజానికి బెంగళూరు, దాని శివారు ప్రాంతాల్లో మంగళవారం రాత్రి నుంచే అభిమానుల కోలాహలం మొదలైంది, బుధవారం ఉదయం నుంచి అది క్రమేపీ పెరుగుతూ పోయిందని మీడియా కథనాలు చెబుతున్నాయి. ఇదంతా గమనించి సాయంత్రం కార్యక్రమానికి అభిమానులు పోటెత్తుతారన్న అంచనా వుండొద్దా? బుధవారం వీధులన్నీ కిక్కిరిసి వైనం గమనించి క్రికెటర్ల ర్యాలీని రద్దుచేసినా కూడా 35,000 మందికి మాత్రమే సరిపడే స్టేడియంలో వేడుకలు సజావుగా ముగుస్తాయని ఎలా అనుకోగలిగారు? అందులోనూ ఈ కార్యక్రమానికి టిక్కెట్ విక్రయాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ లేవు. మొత్తానికి స్టేడియంకు వెళ్తే తమ అభి మాన క్రికెటర్లనూ, వారు గెల్చుకున్న కప్పునూ స్వయంగా చూడొచ్చన్న సందేశం ప్రచారమైంది. పర్యవసానంగా నియంత్రణకు అందని రీతిలో లక్షల సంఖ్యలో అభిమానులు గుమిగూడారు. కార్యక్రమం కోసం 5,000 మంది పోలీసులను మోహరించామని, అయినా ఈ విషాదం చోటు చేసుకున్నదని కంటతడి పెడుతూ కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ చెప్పారు. పోలీసులు తమ శాయశక్తులా విధులు నిర్వర్తించారని, దాదాపు మూడు లక్షలమంది రావటంతో విఫల మయ్యామని ఆయన వివరించారు. కానీ ఆ తర్వాత కొన్ని గంటలకే భద్రతా ఏర్పాట్ల కోసం 1,000 మంది పోలీసుల్ని రంగంలోకి దించామని ప్రభుత్వ న్యాయవాది రాష్ట్ర హైకోర్టులో చెప్పారు. ఇది ప్రభుత్వ యంత్రాంగంలో నెలకొన్న అయోమయాన్ని సూచిస్తోంది. అసలు ఆ వేయి మందైనా ఉన్నారా అనే సంశయాన్ని కలగజేస్తోంది. ప్రత్యక్ష సాక్షులైతే పోలీసుల సంఖ్య మొదటి నుంచీ తక్కువేనంటున్నారు. ఇంతమంది గుమిగూడే సందర్భాల్లో జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్‌డీఎంఏ) సలహా తీసుకోవాలి. కానీ అదీ జరిగినట్టు లేదు. అసలు ఎవరు ఏ గేటువైపు వెళ్లాలో, ఎవరెక్కడ కూర్చోవాలో సూచించే బోర్డులు లేవు. మహిళలు, పిల్లల కోసమైనా విడిగా ప్రవేశద్వారం ఉండాలని నిర్వాహకులకు తోచలేదు. అభిమానుల్ని క్యూలో నియంత్రించేవారూ లేరు, పకడ్బందీ బ్యారికేడ్లూ లేవు. ఉన్న కొన్ని బ్యారికేడ్లూ తొక్కిసలాటలో ధ్వంసమయ్యాయి. ఇన్ని లోపాలు పెట్టుకుని ఊహించని స్థాయిలో జనం వచ్చిపడటంవల్లే ఇదంతా జరిగిందని చెబితే సరిపోతుందా? అసలు ఫైనల్ మ్యాచ్ జరిగిన 24 గంటలలోపే క్రికెటర్లకు నగరంలో సన్మానం చేయాలన్న తొందరెందుకు? అందుకోసం ఒకటి రెండు రోజుల వ్యవధి తీసుకుంటే జరిగే నష్టమేమిటి? జనం వేలంవెర్రిగా అభిమానించే క్రికెటర్లు వస్తున్నప్పుడూ,వారికిసన్మాన కార్యక్రమం నిర్వహించాలనుకున్నప్పుడూ తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన అవసరం వుంటుందన్న అంచనా లేకపోవటం సహించరానిది. అప్పుడెప్పుడో ఆఫ్రికా దేశాల్లోనూ, వర్తమానంలో పాలస్తీనాలోనూ రోజుల తరబడి పస్తులుండి అనుకోకుండా ఆహార పదార్థాలతో వచ్చిన వ్యాన్ కోసం జనం ఎగబడి తొక్కిసలాటలు చోటుచేసుకున్న ఉదంతాలున్నాయి. ప్రాణాలు నిలుపుకోవా లన్న వారి తాపత్రయాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ వెర్రి అభిమానం కోసమో, విశ్వాసాల కోసమో ఎగబడటం, ప్రాణాలు కోల్పోవటం, ప్రభుత్వాలు తమ బాధ్యతేమీ లేదన్నట్టు ప్రవర్తించటం, మళ్లీ మరో విషాదం చోటుచేసుకునేవరకూ అంతా సవ్యంగా వున్నట్టు నటించటం ఎంతకాలం? కనీసం ఈ ఉదంతమైనా దేశంలో అందరి కళ్లూ తెరిపించాలి. ఇలాంటివి జరగనీయరాదని సంకల్పించాలి.